25-7-57

సంపుటము 11 సంచిక 185

Regd H 45 Estd 1925

గోలకొండ పత్రిక

హైదరాబాదు, గురువారము 25-7-1957

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఎ,

4 పేజీలు 7 నయా పైసలు

100684

తొమ్మిదవ అణ్వస్త్ర ప్రయోగం

నెవడా జులై24 ఈవేళ మధ్యాహ్నం 11 50 లకు యూకా ఫ్లాట్ మైదానంలో 10 వేల టన్నుల టిఎన్ టి శక్తిగల తొమ్మిదవ అణ్వస్త్ర ప్రయోగము 500 అడుగుల ఎత్తుగల శిఖరంనుండి జరుపబడింది స్వీడన్ బ్రిటన్, కెనడా, స్పెయిన్ ఫ్రాన్స్, పశ్చిమజర్మనీ, ఇటలీ టర్కీ నెదర్లాండ్స్ పరిశీలకులు 31 మంది దాదాపు 700 మంది సైనిక పరిశీలకులు, పత్రికలవారు యీప్రయోగాన్ని తిలకించారు ప్రయోగానంతరం మడ్డి ఊదారంగు గొడుగు మేఘం 50 సెకన్లలో 20 వేల అడుగులు పైకిపోయింది ప్రయోగ స్థలానికి 2700 మైళ్ల దూరాన ఉన్న పరిశీలకులకు బ్రెంచిలమీదుగాను పత్రికలవారు మున్నగు ప్రముఖులున్న శిఖరాన్ని చుట్టివేస్తూ అణుమేఘం పయినించి ఎడారి అంతటా వ్యాపించింది

గొప్ప వేలం

అసిస్టెంట్ ఇంజినీర్ యూనివర్సిటీ ఎస్టేట్ వారి అనుబంధిత ఉస్మానియా యూనివర్సిటీ ప్రదేశమున బంచరాయ్ కహ్కుంచి వద్దగల 6 పాట్లు 1957 జులై 26వ తేదీన విడి భాగములుగా వేలం వేయబడును

మదన్‌లాల్ ప్రొప్రైటర్
సెంట్రల్ ఆక్షన్ హాల్
సుల్తాన్ బజార్ హైదరాబాద్

విదేశాల్లోని భారతీయ శాస్త్రజ్ఞులకు ప్రధాని నెహ్రూ ఆహ్వానం

వారి అవసరం దేశప్రగతికి ఎంతో అవసరమని ఉద్ఘాటన

తిరిగివస్తే ఆదేశాల్లో ఇచ్చినంత ఇవ్వలేకపోయినా వారికి ఆర్థికపు ఇబ్బందులు రాకుండా చూడగలమని వివరణ

న్యూఢిల్లీ జులై 24

విదేశాల్లో అక్కడి విశ్వవిద్యాలయాలకోసం కృషిచేస్తున్న భారతీయ శాస్త్రజ్ఞులను స్వదేశానికి మరలివచ్చి జాతీయ ప్రగతికై పనిచేయవలసిందని నేడు ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి చేశారు మన జాతీయ రసాయనశాలల్లోను యితర సంస్థల్లోను కావలసినన్ని అవకాశాలు వారికై కలవని ఆయన అన్నారు

విదేశాలలో ఉంటున్న మన భారతీయ శాస్త్రజ్ఞులు మరదేశానికి తిరిగి వచ్చి మన జాతియోన్నతికి పాటుపడాలి, వారి అవసరం మనకెంతో ఉంది అని నెహ్రూ ఈవేళ లోకసభలో అణుశక్తిశాఖ గ్రాంట్లకు సంబంధించిన చర్చ సందర్భంగా ప్రకటించారు

కాని జీతాల విషయంలో విదేశాలలో పనిచేస్తున్న భారతీయ శాస్త్రజ్ఞులు స్వదేశానికి తిరిగివస్తే అమెరికా తదితర దేశాలవారుఇచ్చినంతగా ఇవ్వలేము అయినా వారికి ఆర్థికపు బెడదలు ఉండకుండామాత్రం చూడగలం అని కూడా ప్రధానినెహ్రూఅన్నారు

అణుశక్తిశాఖ గ్రాంట్లపై మాట్లాడుతూ ఎన్ ఎఫ్ బి తయారీకి అనేకమంది ప్రముఖ భారతీయ శాస్త్రజ్ఞులు విదేశాలలో పనిచేస్తూ మనదేశానికి అజ్ఞాతులుగానే ఉంటున్నారనీ అటువంటి వారిలో ప్రస్తుతం ఒన్‌టారియో (కెనడా) లో పనిచేస్తున్న అణుభౌతిక శాస్త్ర నిపుణుడు శ్రీ గుప్తా ఒకరనీ ప్రస్తావించగా ప్రధాని నెహ్రూ పై వివరణను కావించారు శ్రీ తయాబ్జీ మరో శాస్త్రజ్ఞుడు చంద్రశేఖర్ పేరు కూడా చెప్పారు

వీరినిభారత దేశానికిఆహ్వానించారు కాని వారు అంగీకరించి తర్వాత ఒప్పుకోలేదు ఇలా రెండు సార్లు జరిగింది భారత శాస్త్రజ్ఞులకు భారతదేశంలో స్థానం ఉందన్న విమర్శ ఈనాడు నిజం కాదు అని ప్రధాని నెహ్రూ అన్నారు

అణుశక్తిశాఖ గ్రాంట్లను గురించి ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ నేడు భారత ప్రభుత్వం అణ్వస్త్రాలను తయారు చేయిరలచదని ప్రకటించారు ఒకవేళ అణ్వస్త్రాలు తయారు చేయగల సాధన సంపత్తులున్నప్పటికీ ఇండియా ఆ అణుశక్తిని విధ్వంస పరిణామాలకు వినియోగించదని ఆయన అన్నారు ప్రపంచ రాజ్యాలన్నీ తెలివి తెచ్చుకొని ఆనాటికి అణ్వస్త్రాలను నిషేధిస్తేతప్ప మనకూ అణుశక్తి సంపత్తి ఉన్నట్లయితే మనమూ అణ్వస్త్రాలు తయారు చెయ్యవచ్చు అని ఆయన ప్రస్తావించారు

అణుశక్తిశాఖ ముందు పదిపైసేండ్లకుగాను పథకం వేస్తున్నది ముందు చూపుతో మనం నడుస్తున్నాం పెద్ద మొత్తాలలో లేకున్నా మనకూయూరేనియం లభిస్తున్నది కాని రెండో దశలో మాత్రమే అణురియాక్టర్లలో వాడే థోరియం మాత్రం కావలసినంత ఉంది రెండో దశకువచ్చేముందు యూరేనియం వాడవలసినా ప్రథమ దశను దాటాను ప్రకృతి సహజమైన యూరేనియంరియాక్టర్లు ముందు అవసరం తర్వాత థోరియం రియాక్టర్ల దశవస్తుంది థోరియం కేరళలోను బిహార్‌లోను ఉంది అణుశక్తిశాఖ తన బాధ్యతలను గుర్తెరిగి సిద్ధాంత రంగంలోను పరిశోధన, ప్రయోగాల రంగంలోను మంచి కృషి చేస్తున్నది అని ప్రధాని నెహ్రూ వివరించారు

నెహ్రూ ప్రసంగానంతరం 125 కోట్ల అణుశక్తిశాఖ డిమాండ్లను లోకసభ ఆమోదించింది

కాశ్మీర్ కొత్త మంత్రి వర్గం బహుశా నేడు ప్రకటింపబడవచ్చు

శ్రీనగర్ జులై 24

ఢిల్లీలో ప్రధాని నెహ్రూ తదితరులు కాంగ్రెసు హైకమాండు సభ్యులతోను చర్చలు జరిపి కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాంమహమ్మద్ ఈ ఉదయం ఇక్కడికి చేరాడు ఆయనవెంట జాతీయ మహాసభ ప్రధాన కార్యదర్శి బక్షీ అబుల్ రషీద్, సమాచారశాఖ డైరెక్టర్ జె ఎన్ జుట్షలు కూడా ఉన్నారు

ప్రస్తుతం తన నూతన మంత్రివర్గంలో ఎవరెవరు—ఎందరు- ఉంటారో చెప్పడానికి బక్షీ నిరాకరించాడు ఈ సాయంత్రం ఆయన జి ఎం సాదిఖ్‌ను కలిసి చర్చించారు రాత్రికి కొత్త మంత్రివర్గం సభ్యుల జాబితా స్థిరపరుపబడవచ్చు

సాదిఖ్ గత కొన్నాళ్లుగా యిక్కడికి 16 మైళ్ల దూరానగల బాసీగాం ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్నాడు

హరిజన సంక్షేమంపై ప్రభుత్వ శ్రద్ధ, కృషి

సాంఘిక సంక్షేమ శాఖ డిమాండ్లు ప్రతిపాదిస్తూ మంత్రి శ్రీ సంజీవయ్య వివరణ

హైదరాబాద్ జులై 24

కొండ జాతుల వారు నివసిస్తున్న కొన్ని తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలను ఏజన్సీ ప్రాంతాలుగా ప్రకటించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపోస్తున్నదని, మాజీ నేరస్త జాతులు, షెడ్యూల్డుకులాలు, షెడ్యూల్డు జాతులు, వెనుకబడిన తరగతులు మున్నగువాటి సమగ్ర జాబితాను ప్రభుత్వం తయారుచేస్తున్నదనీ, ఈ జాబితాయే కేంద్ర ఆమోదానికి పంపబడుతుందనీ నేడు అసెంబ్లీలో సాంఘిక సంక్షేమశాఖా మంత్రి శ్రీ డి. సంజీవయ్య అన్నారు

నవీన వ్యవసాయ పద్ధతుల్లో కొండజాతుల వారికి శిక్షణ నిమిత్తం ఆంధ్రప్రాంతంలో మూడు పైలటు ఫారంలు పైలటు ప్రాజెక్టులు ప్రారంభించడానికి ప్రభుత్వం పూనుకోగలదని కూడా శ్రీ సంజీవయ్య తెలిపారు వీటికి ఒక్కొక్క దానికి ఒక ప్రత్యేక జిల్లా వ్యవసాయ అధికారిని అధిపతిగా నియమిస్తారు

ఆంధ్రలో వలెనే తెలంగాణలో కూడా మహిళా సంక్షేమం నిమిత్తం ప్రతిజిల్లాకు ఒక్కొక్క మహిళాసంక్షేమాధికారిణిని నియమించాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నట్లుకూడా మంత్రి శ్రీ సంజీవయ్య అన్నారు ఇప్పుడు రాష్ట్రంలో మహిళల నిమిత్తం 8 ప్రభుత్వ శరణాలయాలు, 8 జిల్లా నివాసాలు, ఉన్నాయి ఇవికాక యీయేడాది మరో రెండు ప్రభుత్వ శరణాలయాలు, 6జిల్లా సదనాలు ప్రారంభించగలమని మంత్రి తెలిపారు

ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజీల విస్తరణ కూడా ఆలోచనలో ఉంది

షెడ్యూల్డు జాతులు కులాలకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాలకై రు 21981600, మినలేనియన్ శాఖలకై రు 9924700 లు డిమాండ్లను నేడు అసెంబ్లీలో సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ సంజీవయ్య ప్రవేశపెట్టారు నేడు ఈ డిమాండ్లపై చర్చ పూర్తి కాలేదు

హరిజన విద్యార్థులకైకృషి

షెడ్యూల్డు తరగతులు జాతుల వారి విద్యావిషయంలో ఎంతో ప్రగతి సాధించబడిందని మంత్రి చెప్పారు ఆంధ్రప్రాంతంలో 10 వేలమంది విద్యార్థులతో 408 హరిజన హాస్టళ్లు నడుస్తున్నాయి హరిజనవిద్యార్థులకు స్కాలర్‌షిప్పులకై ప్రభుత్వం 9 లక్షలు కేటాయించింది హరిజనులకోసం ఏర్పాటయిన ప్రత్యేక పాఠశాలలు గతసంవత్సరాది 480 ఉండగా ఈ సంవత్సరాంతానికి 510 కాగలవు ఈ పాఠశాలలలో మధ్యాహ్న భోజన సదుపాయంకోసం విద్యార్థులకై ప్రభుత్వం పటా కేలకులు వ్యయపరుస్తున్నది

మురికి పేటల నిర్మూలన

ఇటీవల భారత ప్రధాని నెహ్రూ కొన్ని మురికి పేటలను సందర్శించిన సందర్భంగా దేశంలో మురికి పేటల నిర్మూలనకు పథకం తయారు చేయబడింది ఈ మురికి పేటల నిర్మూలన కోసం రాష్ట్రప్రభుత్వాలకు గ్రాంట్లు యివ్వబడుతాయి దీనివల్ల సాధారణంగా మురికిపేటల్లోనే నివసిస్తుండే హరిజనులకు లాభం కలుగుతుంది వారికి ప్రభుత్వం గృహనిర్మాణానికి స్థలాలు, పరికరాలు యిస్తుంది అని మంత్రి శ్రీ సంజీవయ్య అన్నారు

ఆవిటకజాతుల సంక్షేమం

తెలంగాణాలో షెడ్యూల్డు కులాల స్కాలర్‌షిప్పు బోర్డు పనిచేస్తున్నదనీ యీ కులాల వారి విద్యనిమిత్తం తగిన మొత్తం కేటాయించబడుతున్నదనీ ఆయన తెలిపారు మాజీ నేరస్థ జాతులవారికై కాలనీలస్కీములకోసం ప్రభుత్వం 6లక్షలు ఖర్చుపెడుతున్నది నాగరక జీవితంతో సమాత్రం సంబంధంలేకుండా అడవుల్లో నివసిస్తున్నరోయలు చెంచులు మున్నగు వాహ్నపునరావాసానికి ఇతోధిక ప్రాధాన్యత కోబడుతున్నది వారి విద్య, గృహసౌకర్యం ఆరోగ్యం మున్నగువాటికై ప్రతియేటా గ్రాంట్లు ఇవ్వబడుతున్నాయి "యా" జ్వర వ్యతిరేకచర్యలు మలేరియా వ్యతిరేకచర్యలు తీసుకోబడుతున్నాయి ఒక్క ఆంధ్రప్రాంతంలోనే వీరికై 562 పాఠశాలలు ఉన్నాయని శ్రీ సంజీవయ్య తెలిపారు

కార్మిక పరిస్థితులు

వ్యవసాయ కార్మికులకు కనీసవేతనాలచట్టం రాష్ట్రమంతటా అమలు పరచబడగలదని ఆయన నేడు ప్రకటించారు ఇప్పుడుయీ చట్టం అమల్లోఉన్నచోట్ల రివెన్యూ ఇన్‌స్పెక్టర్లు దాని అమలునకై అధికార్లుగా ఉన్నారు అదే పద్ధతి కొనసాగించాలా, వేరే ఉద్యోగులను నియమించాలా అని ప్రభుత్వం ఆలోచిస్తున్నది అనేక పరిశ్రమల చట్టాలు కార్మిక చట్టాలు, అమలు జరుగుతున్నందున ప్రస్తుతం కార్మికుల స్థితిగతులు బాగానే ఉన్నాయని మంత్రి సంజీవయ్య అన్నారు ఉద్యోగుల ప్రభుత్వ క్షేమ పథకం బాగా పనిచేస్తున్నది రెండో ప్రణాళికాంతానికి రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజీలు ఏర్పాటుపుతాయి ప్రస్తుతం తెలంగాణలో మూడు, ఆంధ్రలో ప్రతి జిల్లాకొకటి పనిచేస్తున్నాయని ఆయన వివరించారు

ఈ డిమాండ్లపై చర్చను శ్రీ స్వర్ణ వేమయ్య (కమ్యూ) ప్రారంభించారు శ్రీయుతులు భగవాన్ రావు, ఎం ఎస్ రాజలింగం, టి అంజయ్య, శ్రీమతి ఎల్లాప్రగడ సీతాకుమారి లచ్చం నాయుడు, బీసెట్టి అప్పారావు ఉప్పల మాల్యాద్రి (కమ్యూ) కె సుదర్శనరావు కె రాజమల్లు (సోష), సాగి సూర్యనారాయణ ఎం మాదిరాజు (షెడ్యూలిస్టు) పి రాజగోపాలనాయుడు, మహ్మద్ తవాసీల్ (కమ్యూ), దొడ్డనరసయ్య (కమ్యూ), జి గంగారెడ్డి (సోష) నేటిచర్చలో పాల్గొన్నారు చర్చ రేపు కొనసాగింపబడుతుంది

ఒంగోలు అసెంబ్లీ సీటుకు ఉపఎన్నిక

కాంగ్రెసుఅభ్యర్థిగా శ్రీ జి ఆదినారాయణ పేరు సిఫారసు

హైదరాబాదు జులై 24

ఆంధ్ర కవి ప్రకాశం అస్తమయం వల్ల ఖాళీఅయిన ఒంగోలు అసెంబ్లీ స్థానానికి ప్రముఖ ఒంగోలు కాంగ్రెసు కార్యకర్త శ్రీ జి ఆదినారాయణ పేరును ప్రదేశ్ ఎన్నికల కమిటీ ఉప ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థిగా సిఫారసుచేస్తూ కేంద్రపార్లమెంటరీబోర్డుకు పంపింది

నామినేషన్లు దాఖలుచేసే ఆఖరు రోజు జులై 27 అవసరమైతే ఉప ఎన్నికలు ఆగస్టు 25 న జరుగుతాయి

2500 మైళ్లదూరం మూడున్నర గంటల్లో!

న్యూయార్కు జూలై 24

అమెరికన్ జెట్ విమానం ఒకటి కాలిఫోర్నియా న్యూయార్కులమధ్య గల 2480 మైళ్ళదూరం మూడు గంటల 23 నిముషాలలో చేరుకొన్నది ఇంతకుముందు 1955 లో ఈ దూరాన్ని మూడుగంటల 44 నిముషాలలో చేరటం జరిగింది అంటే ఇప్పుడు ఈ వేగంలో కొత్తరికార్డును నెలకొల్పటం జరిగిందన్నమాట

ఎం.ఎల్.ఏలకు కనీస వేతనాలు నిర్ణయించాలా?

మంత్రి ఛలోక్తి మంత్రులకైతే ఆ అవసరంలేదని సోషలిస్టు సభ్యుని రిపార్టీ

హైదరాబాద్ జులై 24

శ్రీఖాట్టం శ్రీరామ్మూర్తి (సోష) సాంఘిక సంక్షేమశాఖ డిమాండ్లపై చర్చ సందర్భంగా యీవేళ అసెంబ్లీలో కార్మికులపని పరిస్థితులను స్థిరీకరించాలనీ కొన్ని తరహాల కార్మికులకు నిర్ణయించిన కనీస వేతనాలకు మార్కెట్ పరిస్థితులకూ ఏమీ సంబంధంలేదనీఅన్ని పరిశ్రమల్లోనివారికీ నాన్ గెజిటెడు ఉద్యోగులకూ కనీసవేతనాల నిర్ణయానికి ఒక కనీస వేతన కమిటీని వేయాలనీ కోరారు

మంత్రి సంజీవయ్య ఆయితే శాసనసభ్యులకు కూడా కనీస వేతనాల నిర్ణయించాలంటారా? (నవ్వులు)

శ్రీ రామమూర్తి తప్పకుండా కాని మంత్రులకైతే కనీసవేతన నిర్ణయం అవసరంలేదనుకుంటాము

"హరిజనవాడ" పదంపై నిషేధం

నేడు తన శాఖడిమాండ్లమీద చర్చ సందర్భంగా మంత్రి శ్రీ సంజీవయ్య హరిజనులు నివసించే ప్రదేశాలను హరిజన వాడలు (పరచేరి-తమిళంలో చేరి అంటేవాడ) అని పిలవడాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిషేధించదలుస్తున్నదనీ వాటిని హరిజన నగర్లని గాని, హరిజన బస్తీలు లేదా హరిజన పట్నాలు అని గాని ఎలిస్తే బాగుంటుందనీ అన్నారు వాడఅనే పేరువల్ల అది పూర్తిగాహరిజనులకే కేటాయింపైనదనీ సవర్ణ హిందువులు అక్కడ ఉండరాదని అర్థం ఏస్తుంది

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు 29వ తేదీన ఢిల్లీనుండి హైదరాబాద్ చేరుకున్నారు

కర్నూల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఐదో వైద్యకళాశాలకు 21వ తేదీన కేంద్రాధికమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి ప్రారంభోత్సవం చేసినప్పుడు తీసిన ఛాయాచిత్రం.

త్రివేదీ దంపతులకు రాష్ట్రస్కౌట్లు గైడ్ల వీడ్కోలు సన్మానం

హైదరాబాద్, జులై 24

ఆంధ్రప్రదేశ్ గవర్నరు భారత స్కౌట్లు గైడ్ల సంస్థ అధ్యక్షుడునగు శ్రీ ఎస్ ఎం త్రివేది స్కౌట్లు గైడ్ల సంస్థ ఉపాధ్యక్షురాలు శ్రీమతి త్రివేదీలకు వీడ్కోలిస్తూ యీ సాయింత్రం ట్యాంక్ బండ్ హైస్కూలులోరాష్ట్రస్థాయి స్కౌట్లు గైడ్లశాఖవారు ఉత్సవంజరిపారు

ప్రేమసూచకంగా త్రివేదీదంపతులకు రెండు జాడీలు సమర్పింపబడ్డాయి

గత నాలుగేండ్లుగా ఆంధ్రప్రదేశ్‌లో సాగిన స్కౌట్లు గైడ్ల ఉద్యమాన్ని దాని ప్రగతిని వివరిస్తూ ఒక పీడ్కోలు సన్మానపత్రం త్రివేదీదంపతులకు అందజేయబడింది ఇప్పుడు రాష్ట్రంలో స్కౌట్లు గైడ్ల సంఖ్య 50 వేలు గత మూడేండ్లుగా 100 శిక్షణ శిబిరాలు నిర్వహింపబడ్డాయి

రాష్ట్ర స్కౌట్లు గైడ్లశాఖ ఛీఫ్ కమిషనర్ శ్రీ ఎం పి పాయ్ త్రివేదీ దంపతుల నాహ్వానించారు వారికి స్కౌట్లుగౌరవవందనం సమర్పించారు

ప్రతివారు రు.5 జాతీయ సేవింగ్స్‌సర్టిఫికెట్లయినా కొనండి

బడ్జెటులోటు పూడ్చుటానికి బందరు సభలో ఆర్థికమంత్రి విజ్ఞప్తి

బందరు, జులై 23

మచిలీపట్నంలోని మునిసిపల్ పార్కులో జరిగిన బహిరంగ సభలో రాష్ట్రార్థికమంత్రి శ్రీ బి గోపాలరెడ్డి ప్రస్తుత రాజకీయ పరిస్థితులను" గుర్తించి గత శనివారంనాడు ఉపన్యసించారు ఆ సభకు శ్రీ కోళ్ళపర్తి నరసింహారావు అధ్యక్షత వహించారు

మహాత్మాగాంధీ నాయకత్వంక్రింద స్వరాజ్యం సంపాదించాము 1947 ఆగస్టు 15వ తేదీన బ్రిటిషువారు ఏ పరిస్థితులలో ఇండియాను వదలివేసి ఎరిపాలనను హస్తగతంచేసి వెళ్ళిపోయినది ఆయన విపులముగా చెప్పారు ఈ సంవత్సరము సుమారు 5 కోట్లు ప్రభుత్వానికి నష్టం వచ్చింది ఈ నష్టము ఎలా పూడ్చాలనే ప్రశ్న ఇప్పుడు ఆలోచించాలి ఈ నష్టము రెండు విధాలుగా పూడ్చవచ్చును, ఒకటి అప్పుద్వారాను, రెండవది కొత్త పన్నులద్వారాను- మరోమార్గము కనపడదు కేంద్ర ప్రభుత్వము మనకు అప్పుఇచ్చేస్థితిలో లేదు ఈమధ్య రిజర్వు బ్యాంకువారు రాష్ట్రాల ఆర్థిక మంత్రులందరిని బొంబాయికి పిలిపించి "పొదుపు" ఉద్యమాన్ని ఒకటి బయలుదేరదీసి తద్వారా డబ్బు గడించుకోవలసినదిగా సలహా ఇచ్చారు కొత్తపన్నులు వేస్తామంటే విమర్శలు ఎక్కువయినాయి రైతులు తమను మినహాయించి ఇతరులమీద పన్ను విధించుమంటారు వర్తకులు తమను మినహాయించు మంటారు-ఎవరికివారు ఇలాగే సలహాఇస్తున్నారు ఈ నష్టం ఎలా భర్తీ చేయాలో చెప్పండి వేరే మార్గము చూపండి అని ఆర్థిక మంత్రి శ్రీ గోపాల్ రెడ్డి బహిరంగ సభలో ప్రశ్నించారు

ప్రతిగ్రామానికి రోడ్డు కావాలంటారు ఎలెక్ట్రిసిటీ కావాలంటారు వ్యవసాయానికి కాలవలు త్రవ్వించుమంటారు ఇదిఇట్లుండగా గ్రామోద్యోగులు యస్- జి టి లు, ఎలిమెంటరీ స్కూళ్ల టీచర్లు జీతాలను పెంచుమంటారు హరిజన గిరిజన సభ్యులు కొందరు హరిజనోద్ధరణకై 2 లక్షల రూపాయలు కేటాయించు మంటారు వీరందరు కోరికకోర్కెలు చాలా సమంజసముగా ఉన్నాయి కాని వీటన్నిటికి డబ్బు ఎక్కడనుంచి వస్తుంది అని ఆయన విచికిత్స కావించారు

స్వరాజ్యం కోసం జైళ్ళకువెళ్లారు లాటీదెబ్బలకు గురిఅయ్యారు ఇంతవరకు చేసినపనులు మధ్యలో ఆపివేయుమంటారా చెప్పండి ఇప్పుడుమీరంతా కొంత త్యాగం చెయ్యాలి ప్రభుత్వం పొదుపు ఉద్యమాన్ని ప్రచారం చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నది నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్సు 5 రూపాయలనుంచి 2 వేలవరకున్నాయి ప్రతివారు తాముగ్రహించేసొమ్ములో కొంత పొదుపుచేసుకొని కనీసం 5 రూపాయల నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్సుకై నా కొని ప్రభుత్వానికి సహాయపడవలసినదిగా శ్రీ గోపాలరెడ్డి విజ్ఞప్తి చేశారు

(ఒ,వి)

అసెంబ్లీల్లో భారత సేవక సమాజంపై విమర్శ కూడదా?

మధ్యప్రదేశ్ స్పీకర్ రూలింగుకు నిరసనగా మొత్తం ప్రతిపక్షం వాకౌట్

భోపాల్, జులై 24

అసెంబ్లీలో భారతసేవకసమాజ్‌కు ప్రాతినిధ్యంలేనందున దానిపై ఆరోపణలు చేయడానికి అనుమతించనని మధ్యప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ కుంజీలాల్ దూబే నేడు రూలింగ్ ఇవ్వగా నిరసన తెలుపుతూ ఎస్ పి, కమ్యూనిస్టు సోషలిస్టు, హిందుమహాసభ జనసంఘాలతోకూడిన మొత్తం ప్రతిపక్ష సభ్యులంతా వాకౌట్ జరిపారు

చంద్రప్రతాప్ సింగ్ తివారీ (పిఎస్‌పి) బడ్జెటు డిమాండ్లపై చర్చలో కాంగ్రెసు ప్రచారానికి భారతసేవక సమాజం ఒక ఉపకరణమని ఆరోపించాడు స్పీకర్ దానికి అసెంబ్లీలో ప్రాతినిధ్యం లేనందున ఆరోపణలు చేయరాదన్నారు బడ్జెటులో భారత సేవకసమాజ్‌కోసం కేటాయింపు ఉన్నందున తనకు విమర్శించే హక్కు ఉందని తివారీపేర్కొన్నాడు స్పీకర్ ఆ ఆరోపణ నిరాధారమంటూ ఆ విషయం ఎత్తవద్దన్నారు

అప్పుడు జగదీశ్ చంద్రజోషి (సోష) లేచి స్పీకర్ రూలింగ్ వల్ల రాజ్యాంగపు 19వ నిబంధన ప్రకారం దత్తమైన వాక్ స్వాతంత్ర్యం భంగపడుతున్నదని పాయింటాఫ్ ఆర్డరు తేగా స్పీకర్ అంగీకరించక తివారీని ఆరోపణ ఉపసంహరించుకోవాలనికోరారు

స్పీకర్ కోరినట్లు చేయడంకన్న అసెంబ్లీనుండి వాకౌటురాను సిద్ధమని తివారీ అని వాకౌటు జరిపారు ఆయనవెంట మొత్తం ప్రతిపక్షం కదిలి వెళ్ళింది

హరిజన సంక్షేమానికి కేటాయింపు చాలదు

అందుకని సాంఘికసంక్షేమశాఖ డిమాండ్లపై చర్చ బాయికాట్!

హైదరాబాద్ జులై 24

కాంగ్రెసు శాసనసభాపార్టీకిసంబంధించిన 27 గురు షెడ్యూల్డు తరగతుల శాసనసభ్యులు తాము సాంఘిక సంక్షేమశాఖ డిమాండ్లపై చర్చలో పాల్గొనబోమని సభానాయకుడు శ్రీ ఎన్ సంజీవరెడ్డికీ, సాంఘికసంక్షేమ మంత్రి శ్రీ డి సంజీవయ్యకూ తెలియజేశారు హరిజన సంక్షేమానికి ఉద్దేశించిన ధనం ఎంత మాత్రం చాలదనీ యితరవర్గాలకు కొంత ధనం తగ్గించి అయినా ఈవర్గానికి కేటాయింపు హెచ్చించాలనీ వీరు సూచిస్తున్నారు

హరిజన సంక్షేమానికి కేటాయింపు తక్కువగా ఉన్నందుకు ఆ క్షేపణగా నేడు అసెంబ్లీలోసాంఘికసంక్షేమశాఖ డిమాండ్ల చర్చలో యీ 27గురు శాసనసభ్యులూ పాల్గొనలేదు

హైదరాబాద్ ఆర్టుసొసైటీ ఆధ్వర్యాన ప్రభుత్వ లలిత కళాశాలలో జులై 26 సాయింత్రం 7 గంటలకు పర్షియన్ మినియేచర్ చిత్రకళా ప్రదర్శనానికి రాష్ట్రారోగ్యశాఖ కార్యదర్శి శ్రీ ఎల్ ఎస్ గుప్త ప్రారంభోత్సవం జరుపుతారు

విదేశాలకుపాకిస్థాన్ డబ్బుచేర్చే వ్యాపారం

ఒక ప్రముఖ మాజీకేంద్ర మంత్రియే రెండుకోట్లు చేర వేశాడని వార్త

కరాచీ జులై 24

పాకిస్థాన్ కేంద్ర ప్రభుత్వ మాజీ మంత్రి, ఒక ప్రాచీన రాజకీయ పక్ష సభ్యుడునైన ఒక ప్రముఖుడు రెండు కోట్ల రూపాయలను లండన్‌కు చేరవేసుకున్నట్లు నేడు కరాచీ వార్తా పత్రికలు ప్రకటించాయి ఆయనఎవరో పేరుమాత్రం పత్రికల్లో వెల్లడింపబడలేదు

లండన్‌లో కార్యాలయంగల ఒక వస్త్రం మిల్లుద్వారా పెద్దమొత్తం లండన్ చేరవేయబడినట్లు కూడా యీపత్రికలు వ్రాశాయి

కరాచీనుండి విదేశీ బ్యాంకులకు డబ్బుచేరవేయడంకరాచీలోనివ్యాపారస్తులకు ఒక వ్యాపారమైపోయిందట ఈపని చేస్తున్నందుకు విదేశాలవారు యీ వ్యాపారస్తులకు మంచికమిషన్ ముట్టజెప్పుతున్నారట కూడా

5 కేంద్రములు

పరిశుభ్రమైన దివ్యౌషధములు.

సరసమైన ధరలు - త్వరితమైన సర్విస్ నమ్మకమైన డిస్పెన్సింగ్‌కు ప్రఖ్యాతి చెందినవి



30 సం॥ అనుభవజ్ఞుని పర్యవేక్షణ క్రింద ఎల్లప్పుడు మీ సర్వీసు చేయుటకు సిద్ధము

యువజనోత్సవ సన్నాహక సమితి

సుల్తాన్‌షాహీలో నిర్మాణం

హైదరాబాద్, జూలై 24

ప్రపంచ యువజనోత్సవ సన్నాహక సమితి కార్యక్రమము సమసరించి నడచు, హైదరాబాదు నగర కేంద్ర యువజనోత్సవ సన్నాహక సమితివారి యాధ్వర్యమున సుల్తాన్‌షాహీ బస్తీయందు పరిసరముండండే వాడలకు క్రీడా, క్రీడా కళాభిమానుల సమావేశమొకటి శ్రీ రాయలు పటేలుగారి భవనంలో జరిగింది ఈ సమావేశములో చాలామంది యువకులు పాల్గొన గలిగిరి సమావేశమునకు శ్రీ నరులకంటి జగన్నాథము గారధ్యక్షత వహించిరి సమావేశములో పాల్గొనిన కేంద్ర యువజనోత్సవ సన్నాహక సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ డి రామస్వామి గారు మాట్లాడుచు క్రీడా- కళాక్షేత్రంలో యితర సాంస్కృతిక రంగాలలో ప్రవేశముండి ఎలాంటి ప్రోత్సాహము లేనందున భూగర్భ గతములైయున్న మణులవలె క్రియారహితులైయున్న నవయువక సమూహమునకు నూతనోత్సాహము కలిగించి వారివారి కళా కుశలతను ప్రజా బాహుళ్యపు దృష్టికి తెచ్చే పదుద్దేశముతో యీసమితి పనిజేయుచున్నదని, మన యువకుల కార్యకుశలత వికసించి అంతర్జాతీయ ఖ్యాతిని గలిగించుటకు యీ సమితి తోడ్పడనన్నదని, అట్టి సమితిలో పాల్గొని యువకులను నూతనోత్సాహవంతులను జేయుటకై ప్రతి పౌరుడు ముందుకు రావలయునని కోరిరి తర్వాత యువజనోత్సవ సన్నాహక సమితి సభ్యుడు శ్రీ ముస్తఫా అలీబేగ్ యువజనోత్సవ సన్నాహక సమితి ప్రాముఖ్యమును వెల్లడిస్తూ మాట్లాడి చర్చల తర్వాత సుల్తాన్‌షాహీ బస్తీలో యువజనోత్సవ సన్నాహక సమితి నొకటి యేర్పరచి తద్వారా కళా-క్రీడాభిమానుల ప్రోత్సాహమునకై నొక బహిరంగ సమావేశమును గానించుటకు నిశ్చయించ జేసెను సుల్తాన్ షాహీ బస్తీ యువజనోత్సవ సన్నాహక సమితికి శ్రీ ఎన్ వి జగన్నాథం అధ్యక్షులుగను, శ్రీమతి టి యస్. సదాలక్ష్మి ఎమ్ ఎల్ ఎ ఉపాధ్యక్ష స్థానమునకు శ్రీ వి కార్ ఖలీల్‌గారు సెక్రటరీగను యెన్నిక గావింపబడిరి పన్నెండుగురు సభ్యులు గూడా నిర్ణయింపబడిరి తర్వాత శ్రీ ఎన్ వి జగన్నాథముగారు మాట్లాడుచు ప్రపంచ యువజనోత్సవ సన్నాహక సమితివారి కార్యక్రమమును విజయ ప్రద మొనర్చు కోరికతో నడపబడుచున్న యీ కార్యములో ప్రతివారు పాల్గొని దాని కార్యక్రమమును ఫలవంతము జేయగలరని విజ్ఞప్తి జేసిరి

హైద్రాబాద్ పిలుపు

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత నవరత్న కల్ప



కనిపెట్టిన వారు హైద్రాబాద్ నందు ప్రతినెల 27 వ తేదీన తాజ్‌మహల్ హోటల్, కింగ్ కోఠిరోడ్, ఫోన్ 5591 సంప్రదించవచ్చును సంప్రదించు వేళలు ఉ॥ 8-0 గం॥ నుండి 12-30 వరకు & సా॥ 4-0 గం॥ నుండి 7-30 గం॥ వరకు వారిని కలిసి సలహా పొంద వచ్చును కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు

"నవరత్న కల్ప" వాడండి

రవలు రత్నములు ముత్యములు, పగడము పచ్చ గోమేధికము నీలము, నీలమణి వగైరా నవరత్నములతో తయారుచేయబడినది

అన్ని విధములైన దీర్ఘవ్యాధులకు అమోఘమైన మందు

సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒక్కటే దివ్యౌషధము

అన్ని క్యాంపుల అడ్రసులకు ఉచిత లిటరేచరుకు వ్రాయండి

Navaratna Kalpa Pharmacy
Jalardl at City (India)

హేవళంబి సం॥ ఆషాఢబహు॥ త్రయోదశి
సా 4-18 అర్ధ రా 12 39
ఉ వ 10.14 మొ॥ 11.43 వరకు
మాస శివరాత్రి
1957 జులై 25 గురువారము
కలివాహనశకము (3 5-1879)

గ్రామ నిర్ణయం

ఈ మధ్య సర్కారువారు గ్రామాలలో కొన్ని పనులు నిర్బంధముగా కావలెనని శాసించారు గ్రామదానముగా ప్రకటితమైన గ్రామాలు యీ హుకుమును మన్నించలేదు "మా గ్రామంలో ఏ పని జరుగవలసిందీ మేము చూచుకుంటాము. సాయపడేట్లయితే సాయపడండి మా పైసలేగదా మీరు వసూలు జేసుకపోయేది, అందువల్ల మాకు సాయపడడం మీ ధర్మం. కాని మా గ్రామపథకం మేమే నిర్ణయించుకుంటాము మా కక్కరలేని పని మా చేత ఎవ్వడూ చేయించలేడు" అని ఆ గ్రామాల ప్రజలన్నారు అంతట పరిస్థితి చక్కబడింది

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1957 జులై 25

గురువారము

మన విద్యుచ్ఛక్తి ప్రణాళికలు

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో విద్యుచ్ఛక్తి డిమాండ్లను ప్రతిపాదించుచు విద్యుచ్ఛక్తిశాఖా మంత్రి శ్రీ జె వి నరసింగరావు విద్యుచ్ఛక్తి ప్రణాళికల ప్రగతిని సమర్థవంతముగా సమీక్షించినారు ఉత్సాహశీలురు, కార్యదక్షులునైన శ్రీ నరసింగరావుగారి యాధ్వర్యమున మన రాష్ట్రములో విద్యుచ్ఛక్తి పల్లె ప్రాంతాలకు యితోధికముగా లభించ గలదని ఆశించుచున్నాము.

దేశముయొక్క పారిశ్రామిక అభ్యుదయమునకు విద్యుచ్ఛక్తి అత్యవసరమైనది. బొగ్గు, ఇనుము, విద్యుచ్ఛక్తి యీ మూడూ పారిశ్రామికాభివృద్ధికి ముఖ్య అవశ్యకతలు ఈ మూడు సమృద్ధిగా నున్న ప్రాంతాలలో దేశసంపద, ఉత్పత్తి అత్యధికముగా జరుగుచున్నది. ఈనాడు మనకు కావలసినది అధిక ఉత్పత్తి దీనిపైననే దేశ అభివృద్ధి ఆధారపడియున్నది. మన రాష్ట్రములో బొగ్గు సమృద్ధిగా కలదు ఇందకుతోడు విద్యుచ్ఛక్తి పుష్కలముగా లభించు అవకాశాలుకూడ మన రాష్ట్రమున కలవు ఈ అవకాశాలు సంపూర్ణముగా వినియోగించుకొనవలసియున్నది. శ్రీ నరసింగరావుగారు తమ ప్రసంగములో సూచించిన ప్రణాళికలన్నియు సక్రమముగా అమలులోనికి రాగలవని ఆశించుచున్నాము మన రాష్ట్రములో విద్యుచ్ఛక్తి సంస్థలు చాలమట్టుకు ప్రభుత్వ యాజమాన్యముననే నిర్వహింపబడుచున్నవి. అటు సంస్థలు మాత్రము ప్రయివేటు యాజమాన్యముక్రింద నిర్వహింపబడుచున్నవి త్వరలోనే యీ సంస్థలనుకూడ ప్రభుత్వము స్వాధీనపరచుకొనగలదని శ్రీ మంత్రిగారు చెప్పియున్నారు తత్ఫలితముగా విద్యుచ్ఛక్తి నిర్వహణ పూర్తిగా ప్రభుత్వ స్వాధీనము కాగలదు ఇది ముదావహమైన సంగతి

విద్యుచ్ఛక్తి ప్రణాళికలకు ధనముయొక్క లోటునగూర్చి మంత్రిగారు ప్రస్తావించియున్నారు ఈ విషయమై కేంద్ర విద్యుచ్ఛక్తి మంత్రి దృష్టికి తీసికొని రాబడినదని వారు వెల్లడి చేసియున్నారు మన రాష్ట్రములో విద్యుచ్ఛక్తి విస్తరణకొరకు కేంద్రమునుండి తగిన ధనసహాయము లభించుట అవసరము ధనముయొక్క లోటు ఎంతయున్నప్పటికిని యీ సంవత్సరము మూడువందల గ్రామాలకు విద్యుచ్ఛక్తి లభింపజేయబడగలదనియు, యించుమించుగా అన్ని తాలూకా కేంద్రాలకు విద్యుచ్ఛక్తి లభించగలదనియు మంత్రిగారు తెలిపిరి ఇందుకు మేము వారిని అభినందించుచున్నాము మన రాష్ట్రమున కొక విద్యుచ్ఛక్తిబోర్డు మరియు సలహా సంఘాలు యేర్పాటు చేయబడగలవని మంత్రిగారు తెలిపియున్నారు విద్యుచ్ఛక్తి శాఖ కార్యదక్షతతో, పాదుపరితనముతో, వ్యాపారసరళిలో పని చేయుటకు కావలసిన సూచనలు భారత ప్రభుత్వము చేసినదని మంత్రిగారు తెలిపియున్నారు ఈ సూచనలకు అనుగుణముగా యీ బోర్డు మరియు సలహా సంఘాలు నెలకొల్పబడనున్నవి

జల విద్యుచ్ఛక్తి స్కీముల పరిశోధనలో జరుగవలసిన అభివృద్ధినిగూర్చి మంత్రిగారు ప్రస్తావించియున్నారు వారు సూచించినరీతిగా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వము నుండి యీ విషయమై ఎక్కువ ధనసహాయము లభించుట అవసరము లేలంగాణాలో విద్యుచ్ఛక్తి విస్తరణను గురించి ప్రస్తావించుచు యీ విషయమై జరిగిన అభివృద్ధి సంతృప్తికరముగాలేదని మంత్రిగారు తెలిపియున్నారు విద్యుచ్ఛక్తి విస్తరణ తెలంగాణా ప్రాంతమునందు హైద్రాబాదు-సికింద్రాబాదు నగరాలలో మాత్రమే జరిగినదనియు, మొదటి పంచవర్ష ప్రణాళికలో పదకొండుగ్రామాలు, పట్టణాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి లభించినదనియు వారు తెలిపియున్నారు. ఈ సందర్భమున వారు "తెలంగాణాలో తలసరి వినియోగము అయిదు యూనిట్ల విద్యుచ్ఛక్తి మాత్రమే హైద్రాబాదుకు సుమారు నూట నలుబదిమైళ్ళ దూరములోనున్న రామగుండము థర్మల్ కేంద్రమువలన చెప్పుకోదగినంత ప్రయోజనము లభించలేదు నిజాంసాగర్ కేంద్రము నుండి విద్యుచ్ఛక్తి పూర్తిగా వాడుకొనుటకు దానిని ఎంతయో అభివృద్ధి చేయవలసి యున్నది హైద్రాబాద్ థర్మల్ కేంద్రము పూర్తిగా లోడుఅయినది ఉత్పాదక యంత్రాలు పూర్తిగా పాతవైపోయినవి రెండవ పంచవర్ష ప్రణాళికలో తెలంగాణ ప్రాంతానికి ఖర్చుపెట్టవలసిన డబ్బు సుమారు అరుకోట్ల రూపాయలు మాత్రమే" అని తెలిపియున్నారు తెలంగాణా ప్రాంతములో విద్యుచ్ఛక్తి ప్రణాళికలు బాగుగా అభివృద్ధి పొందవలసియున్నవి మంత్రిగారు ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధవహించి తమ ప్రసంగములో చేసిన సూచనలకు అనుగుణముగా తెలంగాణా ప్రాంతములో విద్యుచ్ఛక్తి ప్రణాళికల అభివృద్ధి మరియు విస్తరణకు తగిన ఏర్పాట్లు చేయగలరని ఆశించుచున్నాము

తులసీ జయంతి

హైదరాబాగ, జూలై 21

హైదరాబాగు హిందీ ప్రచారసభ ఆధ్వర్యంలో ఆగస్టు 2వ తేదీ సాయంత్రం 6 గంటలకు రాంకోట్‌లో, మహిళా నవజీవనమండలి యొక్క సరోజినీనాయిడు హాలులో తులసీ జయంతి జరుపబడగలదు ప్రఖ్యాత పాట్రియోట్ ఎడిటర్ యశ్‌పాల్ తులసీదాస్‌నుగూర్చి ప్రసంగిస్తారు ఆర్థిక మంత్రి బి గోపాలరెడ్డిగారు సమావేశానికి అధ్యక్షత వహిస్తారు-

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు.-

విశ్వవిద్యాలయ అధ్యాపకుల వేతనాలు; జాతీయ విస్తరణ కేంద్రాలు

ఆంధ్రలో కార్బన్ బ్లాక్ ఫ్యాక్టరీ స్థాపనకు కేంద్రం ఉద్దేశిస్తున్నదని ముఖ్యమంత్రి వివరణ

హైద్రాబాద్, జూలై 24

ఆంధ్ర ప్రదేశ్‌లో కార్బన్ బ్లాక్ ఫ్యాక్టరీ స్థాపించే ఉద్దేశం భారత ప్రభుత్వానికిగలదన్న విషయం ప్రభుత్వం ఎరుగును అని రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయములో ముఖ్యమంత్రి నీలం సంజీవ రెడ్డి నాగిరెడ్డి వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు

అయితే ఈ ఫ్యాక్టరీ ఎప్పుడు ఎక్కడ స్థాపింపబడేది ఇంకా తెలియదు పూర్తి విషయం నిపుణుల ప్రాథమిక పరిశీలనలో ఉన్నది అని వివరించారు

ఆంధ్ర ప్రదేశ్‌లో కొత్త సబ్బు ఫ్యాక్టరీల స్థాపించే క్రతిపాదనలు ప్రభుత్వం ముందు లేవని హైద్రాబాద్‌లో పెద్ద బొగ్గు పరిశ్రమ ఫ్యాక్టరీని భారత ప్రభుత్వం ఏర్పరచ దలిచేది లేనిది రాష్ట్ర ప్రభుత్వానికి ఎట్టి సమాచారం అందలేదని ముఖ్యమంత్రి ఎన్ సంజీవరెడ్డి తెలిపారు

రవాణ్యా మంత్రి కళా వెంకట రావు కాసిరెడ్డి వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ, నెల్లూరు జిల్లా పొద్దిలి తాలూకాకు ఇవ్వబడిన నజ్రానిసెన్స్ రుణం రు 45533 33 ఇంకా వసూలు కాలేదని ఇట్టి ఋణాన్ని తీసుకొని తిరిగి చెల్లించని గ్రామస్తులు, 20 మంది ఇండ్లు ఇరువై ఎనిమిది గ్రామాలలో హంగామా చేయబడినవని పేర్కొన్నారు

ప్లానింగ్ అభివృద్ధి శాఖల మంత్రి బి బి రాజు నాగిరెడ్డి వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ 1957 58 సంవత్సరానికై తొలివరుసలో భారత ప్రభుత్వం మన రాష్ట్రానికి 25 నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ బ్లాకుల అలాట్ చేసినదని ఈ సంవత్సరం అక్టోబర్‌లో మరికొన్ని బ్లాకులు అలాట్ చేయబడగలవని సూచించారు

కమ్యూనిటీ బ్లాకులు

బ్లాకులు సెలక్టు చేయబడిన ప్రాంతాలు సర్వకొండ, ఉర్లాం, తాగరా పురవలస, గోలుగొండ, పెంటపాడు, కలిదండి, గూడూరు, రాజుపాలెం, ఇమాని, పల్లపట్ల, ఖంగారు పేట, కురిచేడు, కర్వేటినగర్, రామకుప్పం, యెర్రగుంట్ల, పుట్టూరు, కడం, నర్సంపేట, పాలేరు వైరా, కొండుర్లు, ఆమన్‌గల్, మోమిన్‌పేట, మూసి

ఇవి 1957 ఏప్రిల్ మొదటి తేదీన ప్రారంభింపబడవలసి ఉండెను

శ్రీ బాపయ్య వేసిన మరో ప్రశ్నకు ఈ మంత్రి సమాధానమిస్తూ 1956 మార్చి ఆఖరువరకు నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ బ్లాకులపై జరుపబడిన వ్యయం, ప్రజలు ఇచ్చిన విరాళం వివరాల తెలిపారు

బ్లాకులపై కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫండ్‌నుండి 1956 మార్చి 31 వరకు చేసిన వ్యయం రు 5191653 ప్రజలు ఇచ్చిన విరాళం రు 1369194

మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ బ్లాకులు, కిందగల గ్రామాలు చాలా ఉండటంవల్ల అన్నిటికి సరిసమానంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుపబడలేదని భారతప్రభుత్వం నిర్ణయించిన స్టాండర్డు ప్రకారం ఒక బ్లాకుక్రింద దాదాపు నూరు గ్రామాలు 66 వేల జనాభా 150 నుండి 200 చదరపు మైళ్ళ ప్రాంతం ఉండాలని తొలి ప్రణాళికా కాలంలో ప్రారంభింపబడిన బ్లాకులు కొన్ని వివిధ కారణాలవల్ల ఈ నిర్ణీత స్థాయినిబట్టి ఏర్పాటు చేయబడటం సాధ్యం కాలేదని ఈ మూడు నియమాలలో జనాభా మాత్రం తప్పనిసరిగా లక్ష్యము తీసుకొనబడినదని వీరు వివరించారు చిత్తూరు జిల్లాలోని బాయిల్పాడు కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బ్లాక్ అతి విశాలమైనది దీనిని 1957 ఏప్రిల్ మొదటి తేదీ తర్వాత మూడు అంతర్ బ్లాకులుగా మార్చడమైనది ఇదేవిధంగా తెలంగాణా ప్రాంతంలోని పటాన్‌చెరువు నికారాబాద్ నదాశివపేట వైరా పాలేరు షాద్‌నగర్ కల్వకుర్తి బ్లాకులు అతి విశాలంగా ఉండటంవల్ల ఈ తేదీ తర్వాత నే తగ్గించబడి మరికొన్ని క్రొత్త బ్లాకులు ఏర్పరచబడినవి

కార్వేటినగర్‌లో క్రొత్తగా నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసు బ్లాకు ఏర్పాటు చేయబడగలదని ఆర్ బి రామకృష్ణరాజాకు ప్లానింగ్ మంత్రి తెలిపారు

విశ్వ విద్యాలయ అధ్యాపకుల వేతనాలు

విద్యామంత్రి ఎస్ బి పి పట్టాభి రామరావు వి గోపాల కృష్ణయ్య వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ యానివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వారు తాము లెక్చరర్లకు, ప్రొఫెసర్లకు రీడర్లకు సూచించిన వేతనపు స్కేళ్ళు అనులు పరచడంలో అయ్యే అదనపు వ్యయంలో 80 శాతము భరించగలమని తెలిపారని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఈ అవకాశాన్ని వినియోగించు కొంటున్నదని ఆంధ్ర వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలు ప్రభుత్వానికి గ్రాంట్ల చెల్లింపుకై అప్లై చేశాయని ఈ విషయం ఆలోచింపబడుతున్నదని సూచించారు

విశ్వవిద్యాలయాలను ఎఫ్ ఎన్ ఎల్ సి టెక్స్టుబుక్‌ల ప్రచురింపుని అధికార మిచ్చినదా? ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఇంగ్లీషు ఉర్దూ వెంకటేశ్వర విశ్వ విద్యాలయానికి తెలుగు సంస్కృతం టెక్స్టుబుక్‌ల పరిచయం చేయడానికి అధికార మివ్వబడినదా? అని ఈ సభ్యుడు వేసిన ప్రశ్నకు విద్యామంత్రి బొనగాని నమాధానమిచ్చారు

జి- యల్లమందారెడ్డి వేసినప్రశ్నకు విద్యామంత్రి సమాధానమిస్తూ పార్యగంధాల ప్రచురించాలనే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదన్నారు అయితే వచ్చేవిద్యా సంవత్సరం నుండే ప్రభుత్వం వీటిని ప్రచురించే అవకాశం లేదని తెలిపారు

కార్మిక సాంఘిక సంక్షేమ మంత్రి డి సంజీవయ్య వేసయ్యకు 1956 డిసెంబర్‌లో రాయలసీమలోని అదోని కొటాలిమిల్స్ యజమానులు 15 మంది కార్మికుల తొలగించారని తెలిపారు హయిదరాబాదులోని భారతప్రభుత్వపు గోదాములమూసివేయడం వల్ల ఇటీవల400 మందిని తొలగించి వేయబడినారు. వీరిలో పలువురికి ప్రత్యామ్నాయ ఉద్యోగాలు చూపబడినవి మిగిలినవారు ఖాళీలు ఏర్పడినప్పుడు చేర్చుకొనబడగలరు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ శాఖ చివచే సమావేశం హైద్రాబాద్‌లో జరుగుతుంది

అందరికన్నా వాణిజ్య వర్గాలే ఎక్కువ సేవచేయాలి

జాతిభారం అంతాకలసి భరించాల్సి ఉన్నదని శ్రీ ఢేబర్

(8వ కాలం తరువాయి)

బొంబాయి, జూలై 24

వ్యాపారస్తులు పారిశ్రామిక వేత్తలు తమ దృక్పథంలో మార్పు తెచ్చుకొని దేశ సమస్యల పరిష్కారానికి జాతి అభివృద్ధికి తోడ్పడాలని కాంగ్రెస్ అధ్యక్షులు ఢేబర్ ఇక్కడ అన్నారు

ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీవారు కి జె హాలులో ఏర్పాటుచేసిన సేల్సుటాక్స్ కాన్ఫరెన్స్‌లో శ్రీ ఢేబర్ ప్రసంగిస్తూ పూర్వ సంస్థానాలలోని రాజులు, జమీందార్లు తమఅలవాట్లను, భావాలను మార్చుకొన్నారని ఇప్పుడు వ్యాపారస్తులు పారిశ్రామిక వేత్తలు వారి మార్గాన్ని అనుసరింపవలసి ఉన్నదని పేర్కొన్నారు "భారత దేశ ప్రగతిని మిగతా ప్రపంచం యావత్తు తిలకిస్తున్నది దేశ సమస్యల ఇక్కడ ప్రభుత్వంకాక పూర్తి జాతిరక్షణ ఎదుర్కొని అభివృద్ధిని సాధించవలెను తొలి దశలో ప్రజలు పన్నుల భారాన్ని అనుభవించగలరు కాని మన్నుందు జాతి రూపొందిన తర్వాత వచ్చేతరం వారు కష్టాలు అనుభవించవలసిన అవసరం ఉండదు పరిపాలకులు ప్రజలు భారాన్ని సమానంగా భరించడం రాజ్యాంగ సంబంధమైన పన్నులు వసూలు ప్రభుత్వాన్ని బలపరచుకొనడానికి కాదు ప్రజల బలపరచడానికేను వివిధ వృత్తులు జ్యాపారాలలో ఉన్నవారు ఒకరినొకరు గౌరవించుకొని జాతి భారాన్ని అంతా భరింపవలెను జాతికి ఎక్కువసేవ చేయవలసిన వారు వ్యాపారస్తులేను" అని ఢేబర్ సూచించారు

వీరికన్నా ముందు ఫెడరేషన్ అధ్యక్షులు బాబూభాయ్ ఎమ్ చినాయి వసంగిస్తూ వాణిజ్యవర్గం పన్నులు చేయడానికి వ్యతిరేకం కాదని అయితే అవి నిజాయితీగా అనుసరించే విధానం పద్ధతి వీరికి ఎక్కువ ఇబ్బందుల కలిగించేదిగా దిక్కులతో కూడుకొన్నదని అన్నారు

కంట నరి - యీనెలలో హైద్రాబాదులోని జ్వరముల ఆసుపత్రిలో యీవ్యాధికిసంబంధించిన 10 కేసులు చేర్చుకోబడినవి.

ఎంటరిక్ జ్వరము - హైదరాబాద్‌లోని జ్వరముల ఆసుపత్రిలో యీ నెలలో 7 కేసులు చేర్చుకోబడినవి

శీతజ్వరం - యీనెలలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, హైద్రాబాద్ సికింద్రాబాద్ నగరాలలో కలిసి 69 007 మందికి శీతజ్వరం సోకింది 14 మంది మరణించారు- వ్యాధిసోకకుండా చికిత్స యేర్పాటు సౌకర్యాలను ఆరోగ్యశాఖవారు కల్పించారు-

రాష్ట్రంలో అంటువ్యాధులు

గతనెలపరిస్థితి సమీక్ష

హైద్రాబాదు, జూలై 24

1957 జూన్ నెలలో రాష్ట్రంలో కలరావ్యాధి ఎక్కువైంది మొత్తం మీద యీ వ్యాధి 639 మందికి సోకి 209 మంది మరణించారు మే నెలలో 225 మందికి మాత్రమే సోకింది, 84 మంది మాత్రమేమరణించారు. ముఖ్యముగా నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో యీ వ్యాధి వ్యాపించినట్లు వార్తలు శ్రీకాకుళం, కర్నూలు వరంగల్లు, కరీంనగర్, మహబూబ్ నగర్, హైద్రాబాద్ జిల్లాలలోఅక్కడక్కడ చెదురుచెదురుగా యీవ్యాధి సోకింది అయాచోట్ల అవసరమైన మందు జాగ్రత్త చర్యలు గైకొనబడినవి వ్యాధిసోకిన ప్రాంతాల్లోని మంచినీటివనరులలో మందులు కలుపుట, వ్యాధిగ్రస్తులు గల ఆవరణలు, వారి వస్తువులను శుభ్రపరచుట మొదలగు చర్యలు తీసుకోబడినవి. వ్యాధిప్రాంతములలోను, చుట్టుప్రక్కలను, అందరికీటీకాలు వేయబడినవి.

సమీక్షా కాలంలో రాష్ట్రములో మసూచి వ్యాధి ఇంకా చాలాతగ్గింది. గత నెలలో యీ వ్యాధి 1172 మందికి సోకి 217 మంది మరణించారు. యీనెలలో 775 మందికి మాత్రమే సోకింది 155 మంది మరణించారు.

శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, కడప జిల్లాలలోనూ, హైద్రాబాద్ నగరంలోనూ యీవ్యాధిఉన్నట్లువార్తలు. అనంతపురం, చిత్తూరు, వరంగల్లు, ఖమ్మం, కరీంనగర్, మెదక్, నల్లగొండ, హైద్రాబాద్ జిల్లాలలోనూ సికింద్రాబాద్ నగరంలోనూ అక్కడక్కడ కొద్దిగా యీవ్యాధిసోకింది. ప్రాథమిక చికిత్సలు, తిరిగి టీకాలు వేసే కార్యక్రమం రాష్ట్రమంతటా ముఖ్యంగా వ్యాధి సోకిన ప్రాంతాలలోనూ, చుట్టుప్రక్కల ప్రాంతాలలోనూ నిర్వహింపబడుతి, ఇతర విలైన మందు జాగ్రత్త చర్యలున్నీ గైకొనబడినవి

ప్లేగు - ఈనెలలో కూడా రాష్ట్రములో ఎక్కడా ప్లేగు వ్యాధి లేదు. నగరంలో యితర ప్రదేశాల్లోనూ, ఎలుకలను, యీ వ్యాధి క్రిములను సంహరించే కార్యక్రమంకొనసాగింపబడింది-

(7వ కాలం చూడండి)

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధికి కృషి

ప్రభుత్వం-ప్రజలు ఎక్కువ శ్రద్ధ తీసుకొనాలని శ్రీ వేణు గోపాల్

హైద్రాబాద్, జూలై 24

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి పరచుటకై ఒక కమిటీని వేయవలసినదిగా ప్రభుత్వాన్ని ఆంధ్ర ఛేంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వి వేణుగోపాల్ అభ్యర్థించారు ఆంధ్ర ప్రదేశ్‌లో సహజ సంపదలకు కొదువ లేదు ఖనిజములు మొదలగునవి ఇంకా అన్వేషింపబడవలసి ఉన్నాయి పరిశ్రమల ప్రాధాన్యాన్ని ప్రజలకు ఎరుకపరచడమేకాక మధ్యరకం మరియు భారీ పరిశ్రమల ఎన్నింటినో నెలకొల్పవారిని ఆహ్వానించాలి అని వీరు తెలిపారు

కొంతవ ప్రణాళికలో పరిశ్రమల అభివృద్ధికి ఆంధ్ర ప్రదేశ్‌కు కేటాయింపబడిన మొత్తం రు 17 37 కోట్లు మన అవసరాలకు ఏమూలకూ సాలవు ఆంధ్ర తెలంగాణా పట్టముల ఏకీకరణ నీటి తీరువ పన్ను, విద్యుచ్ఛక్తి రేటును రెండు ప్రాంతాలలో సరిసమానం చేయుటవల్ల వచ్చేఆదాయం కేంద్రంనుండి అంతర్ రాష్ట్ర అమ్మకం పన్ను ఆదాయంలోను ఎక్కువ తగ్గి మొత్తాల పాదుపు ఇద్దరుమధ్యలోను లభించే నాటాల వల్ల రాష్ట్ర ఆదాయం తగినంతగా పెరిగి రెండవ ప్రణాళికను విజయవంతంగా అమలుపరచవచ్చునన్న విశ్వాసాన్ని ఈతను వ్యక్తం చేశారు వాణిజ్య పంటలపై ఏ ఇతర పన్నులు వేయకూడదని వీనిపై కొనుగోలు అమ్మకం పన్నులులేకుండా చేయాలనికోరారు

శ్రీ వేణుగోపాల్ రాష్ట్ర సహజ సంపదల పేర్కొంటూ వీనితో సాధారణమైనవి కాక ఖారీ పరిశ్రమల ఏర్పరచవచ్చనిఅన్నారు వివిధబహుళ ప్రయోజనాత్మక ప్రాజెక్టుల వల్ల ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి రాష్ట్ర పారిశ్రామికరంగానికి చాలాతోడ్పడగలదు

కృష్ణాగోదావరిలాంటి జీవనదులు విశాలమైన సముద్రపు కోస్తా నౌకా పరిశ్రమకు గూడా విస్తృత అవకాశాన్ని ఇస్తున్నది పలు రేవుల ఏర్పరచి ఉన్నవాటిని అభివృద్ధి పరచి విదేశ వాణిజ్యాన్ని పెంపొందింపవచ్చును కోస్తా వ్యాపారం నౌకాయానం పెరగడంవల్ల రైల్వేలపై ఒత్తిడి తగగలదు ఇక్కడ లభించే ఖనిజములు ముడినరుకులు ఈప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి వినియోగింపవచ్చును

పంచాయత్ కమిటీల గుమాస్తాల వేతనాలు

జంట నగరాల విద్యాసంస్థలందు హరిజన విద్యార్థులకు ప్రవేశాన్ని గూర్చి స్వల్పవ్యవధి ప్రశ్నలు

హైద్రాబాదు, జూలై 24

హైదరాబాదు సికింద్రాబాదు జంటనగరాలలోని వివిధ విద్యా సంస్థలందు హరిజన విద్యార్థులకు ప్రవేశం దొరకలేదన్న అంశాన్ని పంచాయత్ కమిటీల ఉద్యోగుల వేతనపు స్కేళ్ళు మార్చబడుటను గూర్చి స్వల్పవ్యవధి ప్రశ్నలద్వారా సమాధానాన్ని రాబట్టుటకు ప్రయత్నం జరిగినది

ఎమ్ రాజేశ్వరరావు వేసిన ప్రశ్నకు కార్మిక సాంఘిక సంక్షేమ మంత్రి డి- సంజీవయ్య సమాధానమిస్తూ కొన్ని విద్యా సంస్థలలో హరిజనులకు ప్రవేశం దొరకలేదని తమకు తెలుపుబడకోలేదని సాధారణ విద్యగూర్చి సెడ్యూల్డు కాస్ట్సువారికి స్టీల్ రిజర్వేషన్ లేదని వృత్తి కళాశాలలో వీరికి రిజర్వేషన్‌గలదనిఅది పదహారు శాతమని అన్నారు ఇంకా వీరు ప్రభుత్వ విద్యా సంస్థలందు సెడ్యూలుకాస్ట్సు విద్యార్థులకు ప్రవేశం దొరినదని ఆంధ్రలోవలెనే తెలంగాణా ప్రాంతపు హరిజనులకు విద్యా సౌకర్యములకు సంబంధించిన నియమాల అమలుకరచ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలిపారు

స్థానిక స్వపరిపాలనా మంత్రి కె. బ్రహ్మానందరెడ్డి పిల్లలమర్రి రాంకిషన్లు వేసిన స్వల్పవ్యవధిప్రశ్నకు సమాధానమిస్తూ స్పెషల్ గ్రేడు పంచాయత్‌లలో క్లర్కుల వేతనపు స్కేలు రు- 60- 2- 80 అని ఇది రు 55-2 85కు సవరింపబడినదని ఇక ఒకటి, రెండు, మూడు గ్రేడు పంచాయతీలలో క్లర్కుల వేతనపు స్కేలు రు 35-2-65 అందెనని ఇది 35 2 55కు మార్చబడినదని ఫస్టు మరియు సెకండ్ గ్రేడుపంచాయత్‌ల సీనియర్ క్లర్కులకు వరుసగా రు 10 మరియు 5 సూపర్ వైజరీ అలవెన్సు ఉన్నదని బిల్‌కలక్టర్ల వేతనపు స్కేలు రు 25-1-35ఉండగా ఇది25 1 35కు మార్చబడినదని తెలిపారు

రు రేటులు అంతకు ఎక్కువ ఆదాయంగల గ్రామ పంచాయితీలందు క్లర్కులు మరియు బిల్‌కలక్టర్ల వేతనపుస్కేలు రు 35 2 55 ఉన్నది

నేడు బంగారు వెండి వరలు

గుబ్బా బుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
టెలిఫోన్ నం. 4941
(కల్దారు రేట్లు)
హైదరాబాద్, 24-7-57

120 శేర్ల పల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యం	55-0 0	58-0-0
సాంబర్లు కొ॥	58 8 0	62 8 0
సాంబర్లు కొ॥	67 0 0	69 8 0
నూకలు	38 0-0	45 0-0
వరంగల్ సాం॥కొ॥		79 0 0
కందులు పెద్దవి	45 9-0	45 12 0
కందులు చిన్నవి	42 8-0	43-0 0
మినుములు	59-0 0	60-0 0
సెనగలు	43-0-0	44-0 0
పెల్లం	38 0-0	44 0 0
తెల్లజొన్నలు	47-0 0	52 8-0
పచ్చజొన్నలు		46 0 0
మిరపకాయలు	110-0-0	155 0-0
పసుపు	40 0-0	47 0 0
పెనగ్గు	48 0 0	49 0 0
ఉల్లిగడ్డ పాతది	32 0 0	34 0 0
చింతపండు కొత్తది	28 0 0	40-0 0
తెల్లనువ్వులు	110 0-0	118 0 0
బోధన్ శక్కర (నం॥ 13)		107 0 0
పెద్దకందిపప్పు	63 0-0	64 0 0
చిన్నకందిపప్పు	59 0-0	60 0 0
పెనగపప్పు	53 8 0	54 0-0
పెసరపప్పు	64-0 0	68 0-0
మినుపపప్పు	90-0 0	93 0 0
లంకపిండి	52 0 0	54 0 0
పులుపలు		29-0 0
అముదాలు		71-0-0

12 శేర్ల పుణుము

అల్లం	1-8 0	1-12-0
యెల్లిగడ్డ	4 0-0	6 0-0
పల్లుకూలి		17 0-0
ఆలుగడ్డ	5-10-0	5 12 0

40 శేర్ల పుణుము

నెయ్యి	120 0-0	145 0 0

ఈ ప్రకారం బంగారు అయిన ధరలు బ్రాయించినాము గిట్టిన సరుకులు తెప్పించుకోవచ్చును; తెప్పించుకోవచ్చును

హెచ్ ఉట్



పిల్లల సర్వరోగ నివారిణి - సీసా, 0-6-0. వాడు పద్ధతి, సీసాతో పంపబడును

అన్ని మందుల షాపులలోను దొరుకును

దేశీ దవాఖాన
ఫోన్ 4984
మోజంజాహీ మార్కెట్
హైదరాబాద్-1

రేడియో

హైదరాబాద్

411 0 మీటర్లు (730 కిలోసై)
శుక్రవారం, జులై 26

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి), కార్యక్రమ వివరణ 7 00 తె-వా, 7-15 ఎస్- సిహెచ్- కృష్ణమాచార్యులు వయొలిన్ (విజయవాడనుండి రిలే), 7 45 క-వా, 8-00 అం వా, 8-15 హిం-వా, 8-30 ఘులామ్ సిద్దిక్ ఖాన్ రాగ్ ఘూర్జరీతోడి, 8-45 నర్గీస్ బానో ఘజల్, 9 00 ప్రసార సమాప్తి

మ॥ 12 30 ఘులామ్ సిద్దిక్ ఖాన్, 12 50 మ-వా, 1-00 శ్రీ సంసార్ (ఉర్దూ), 1-45 సారంగి (రి) 1-50 తె-వా, 2-00 వాద్యసంగీతం (రి), 2 10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు, 2-40 సితార్, సరోద్ (రి), 2-50 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, 3-20 ప్రసార సమాప్తి

3-45 పాఠశాలలకు (ఉర్దూ), 4-15 ప్రసార సమాప్తి

సా॥ 5-30 అంధోని మాత్యూస్ గీత్, ఘజల్ 5-45 హిందూస్థానీ సంగీత పాఠం, 6 00 స్థానిక వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామసీమ (స్త్రీలకు), ఎల్లమ్మ అనుభవాలు చదువు ప్రసంగము, ప్రణాళిక ప్రగతి ప్రసంగము, గీతావళిపురాణకాలక్షేపం, మాటామంతీ, 7-00 తె వా, 7 15 గ్రామసీమ (పిల్లలకు), 7 30 కర్ణాటక శాస్త్రీయ పరిచయ ప్రసంగము (ఎ-రి), టి- ఎన్- రాజరత్నంపిళ్ళై (మద్రాసునుండి రిలే), 7-45 టి-ఎన్ రాజరత్నం పిళ్ళై నాదస్వరం (ఎ రి) (మద్రాసునుండి రిలే), 9-00 అం-వా, 9-15 మ-వా, 9-30 కర్ణాటక శాస్త్రీయ సంగీతము (ఢిల్లీ నుండి రిలే), 11-00 ప్రసారసమాప్తి

విజయవాడ

357 1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6 40 భక్తి రంజని (ఎ రి) 7 00 తె వా, 7 15 ఎస్ సి హెచ్. కృష్ణమాచార్యులు వయొలిన్ 7-45 గాంధీధర్మ- భజనావళి 8 00 అం. వా, 8-15 హిం వా, 8 30 ప్రసార సమాప్తి-

మ॥ 12 30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 1 00 శాస్త్రీయ సంగీతం(రి), 1 30 సుగమ సంగీతం (రి), 1 40 హిం. వా, 1 50 తె- వా, 2 00 క్లారినెట్ నిలయ విద్యార్థులకు 2-10 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 2 40 క్లారినెట్ నిలయ విద్యార్థులకు 2-50 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 3 20 ప్రసార సమాప్తి-

సా॥ 5-30 ఆంగ్లంలో చర్చ 5 4 గాంధీజీనిగూర్చి ఆంగ్లంలో ప్రసంగం 5-50 వాద్యసంగీతం (రి), 6-00 స్థానిక ప్రకటనలు, 6 05 ప్రాంతీయ వార్తలు 6 15 గ్రామస్థుల కార్యక్రమము (స్త్రీలకు) 7- 00 తె వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము రంగలరాట్నం 7 30 కర్ణాటక వాణీ పరిచయ ప్రసంగము (తమిళము) టి- ఎన్ రాజరత్నం పిళ్ళై (ఎ రి-), (మద్రాసునుండి రిలే) 7-45 టి ఎన్ రాజరత్నంపిళ్లై నాదస్వరం (ఎ రి) (మద్రాసునుండి రిలే) 9 00 అం వా, 9-15 మానవ హక్కులు ఆంగ్లంలో ప్రసంగం 9 30 కర్ణాటక శాస్త్రీయ సంగీతము (ఢిల్లీనుండి రిలే) 11-00 ప్రసారసమాప్తి

గ్రామ వార్తలు

పోసానిపేటలో ప్లేగు వల్ల మరణం

జోగిపేట జులై 23

అందోల్ తాలూకా జోగిపేట నగరంకు సుమారు అరమైలు సమీపమునగల పోసానిపేట గ్రామములో ఎన్నడెఎందల జన సంఖ్య గలదు జోగిపేట చెడు వాతావరణం సోకి 15 దినములనుండి ఇన్ఫ్లుయెంజా వ్యాధి బలి 400 మందికిపైగా బాధించినది ఇదే వ్యాధివలన ది 19-7 57న దేవమ్మ అనే 50 సం॥ల స్త్రీ మరణించినది రోజు అనేక రోగులు జోగిపేటకువచ్చి ఔషధం తీసుకు వెళ్ళుచున్నారు ఇక్కడవ్యాధి ఉద్ధృతాన్నిబట్టి వైద్యశాలకు మందులు పంపించి గ్రామాలలోగూడ తిరిగి మందులుఇచ్చే సంచారవైద్య సౌకర్యాలు కలిగించవలెను

జోగిపేటలో టెలిగ్రాఫ్ సౌకర్యం

జోగిపేట, జులై 23

జోగిపేట నగరము గొప్పవర్తక కేంద్రం అవుటవలన ఇక్కడికి దూర దూరములనుండివ్యాపారస్తులువచ్చుచుందురు సీజన్ లో వేలకొలది బస్తాల క్రయ విక్రయములు జరుగుచుండును. ధరలుహెచ్చుతగ్గులతోండరగా తెలుపడానికి టెలిగ్రాఫ్ ఆఫీస్ లేని కారణమున వ్యాపారస్తులు అనేక ఇబ్బందులకు గురిఅగుచున్నారు చాల సమయములలో వ్యవసాయదార్లుగూడ నష్టపడుచున్నారు ఇంతి పట్టణానికి ప్రజలు వర్తకులు టెలిగ్రాఫ్ ఆఫీసు ప్రభుత్వానికి కావలెనని మహజర్లు పంపుకొన్నారు

స్టేట్ బ్యాంకు శాఖ

జోగిపేట, జులై 24

జోగిపేటలో ఇక్కడ సుమారు 25 కమీషన్ కొట్లు సుమారు 50 ఇతర బిల్లర దుకాణాలు ఉన్నవి ఇక్కడ సంవత్సరానికి సుమారు రు 70 లేక 60 లక్షల వ్యవహారం నడవవచ్చునని అందనా ఇక్కడ చేనేత సహకార సంఘం, ఉన్ని సహకార సంఘం, నీరుకు సహకార సంఘం, మొత్తం మూడు సహకార సంఘములు ఇంచుమించు 6, 7 లక్షల టర్నోవర్ లో వ్యాపారం నడుచును వీనికి ప్రభుత్వంవారు ఇంచుమించు లక్ష రూపాయల వరకైనా అప్పునహాయం చేసినారు ఇక్కడ బ్యాంకు నడుపాయాలులేవు ఈ మెదక్ జిల్లాలోకూడ స్టేట్ బ్యాంక్ శాఖ లేదు ఈ సుధీన స్టేటు బ్యాంకు శాఖలు ఈ సంవత్సరం స్థాపించెనని ప్రకటించినారు. కాన ఒక శాఖ మెదక్ జిల్లాకు గొప్పవ్యాపార స్థలమున దగిన జోగిపేట నగరములో స్థాపించుట సమంజసము (ఒ వి)

వన మహోత్సవము

మంథెన, జులై 23

స్థానిక ప్రభుత్వ ప్రభుత్వేతర కార్యాలయములన్నియు వనమహోత్సవమును జరుపుకొనినవి ఈ సందర్భమున ప్రభుత్వోన్నత పాఠశాలలో జరిగిన సమావేశములో శ్రీవాహదలీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఈ ఉత్సవపు ప్రాముఖ్యమునుగూర్చి వివరించిరి తరువాత యస్ బాపు మరియు డి సత్యనారాయణ, జూనియర్ బేసిక్ పాఠశాల విద్యార్థులు ఉపన్యసించిరి హైస్కూలు విద్యార్థులైన శ్రీయతులు అశోక్ కుమార్ మరియు హరికిషన్ గేయమును పాడిన తరువాత టి మనోహర్, యం రాజన్న మరియు భూమిరెడ్డి గారలు వృక్ష సంపదయొక్క అవసరమును గూర్చి తమ అభిప్రాయముల వెలిబుచ్చిరి

పాఠశాలావరణలో ప్రతి తరగతి పక్షమున మొక్కలు నాటబడెను

పోదుపుచేసికొనుడు

మొత్తము కుట్టు పనులు ఇంటిలో చేసికొని పొదుపుచేసికొనుడు



నిర్మాతలు జై ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్ కలకత్తా
సోల్ ఏజంట్లు - సథూలాల్ జీ
రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదు ఫోన్ 6415
గన్‌ఫౌండ్రి, హైదరాబాదు ఫోన్ 5118
జిల్లా కేంద్రాలలో ఏజంట్లుగలరు
ఉషా మెషిన్‌ను కిస్తులపై తీసికొనండి
సులభమైన నియమావళి వివరములు -
మా షోరూం దుకాణములలో మెషినులు కిస్తులపై హైదరాబాదు, సికింద్రాబాదులలో అమ్మబడును
(1 A)



న్యూయార్క్ పట్టణంలో నేడు ఎవరైనా తమ జీవితం పూర్తిగాబాగు టికి వెళ్ళకుండా గడుపవచ్చు- అంతా డర్ గ్రౌండ్ ట్రైన్‌లద్వారా దుకాణాలు ఆఫీసులు వినోదస్థలాలు మున్నగు అన్నింటికి కనెక్షన్ లు కలవు-

ఇటీవలనే స్వతంత్రమైన గోల్డు కోస్టు అనగా ఘనా- ఇదిఆఫ్రికాలోని ఒకటి- అతి త్వరగా ఈదగల సీల్ చేప మూడు సెకండ్లలో నూరు అడుగులు ఈదగలదు- అనగా గంటకు 70 మైళ్ళు-

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను మరచిపోయారా?

భూసంస్కరణలను వ్యతిరేకించే శాసనసభ్యులకు గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ప్రశ్న

తెనాలి, జులై 24

భూసంస్కరణలను పురస్కరించుకొని గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావుగారిక్రింది ప్రకటన గావించుచున్నారు

"కాంగ్రెస్ పార్టీ నవనమాజనిర్మాణాన్ని నెలకొల్పుటకు తన ఎన్నికల ప్రణాళికలో కొన్ని నిర్దిష్ట నిర్ణయాలను ప్రకటించింది ఎన్నికల సమయంలో ఓటరులు అందులో ముఖ్యముగా చదువరులు శాంతియుత అభ్యుదయ భావాలుగల వర్గాలు కాంగ్రెసు రూపొందించిన నిర్ణయాలను కాంగ్రెసు ప్రకటించిన ఆశయాలను క్షుణ్ణంగా పరిశీలించిన మీదటనే ఒక నిర్ణయానికి వచ్చారు. వ్యక్తుల హెచ్చుతగ్గుల కంటే, కుల మత భేదాలకంటే నిర్దిష్ట నిర్ణయాలకే ఓటరులు యెక్కువ విలువ నిచ్చారు. పార్లమెంటరీ సంప్రదాయములగల దేశాలలో ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగు ఎన్నికల సమయములో విదేశములలో నైనా ఏ సమయములోనైనా విదగ్ధజ్ఞానముగల ఓటరులు పార్టీ ప్రణాళికను ప్రకటించిన నిర్ణయాలను అధికారములోనికి వచ్చినతేదుపరి పార్టీ నిర్వహించే పరిపాలనా పద్ధతులను నమ్మకచేసి ఓటు దేస్తూ వుంటారు. విభిన్నంగా కాంగ్రెసు పార్టీ కొన్ని నిర్ణయాలను ప్రకటించిన విషయము, ఆ నిర్ణయాలకు నమ్మకిని తెలియచేస్తూ ఓటరులు కాంగ్రెసుకు విజయాన్ని చేకూర్చిన విషయం సర్వజనవిదితమే ఓటరులు కాంగ్రెసు అభ్యర్థులపై ఉంచిన విశ్వాసానికి కాంగ్రెసు శాసనసభా సభ్యులు ఓటరులకు కావించిన వాగ్దానాలను సాధ్యమయినంతవరకు తుచ- తప్పకుండా అనుసరించటం, అమలు పరచటం వారి కనీసధర్మం"

ఇటీవల ఆంధ్రప్రదేశ్ శాసనసభలో భూ సంస్కరణలపై జరిగిన వాదోపవాదాలను పరిశీలించిన కొందరు శాసనసభ్యులు, పార్టీ ప్రణాళికను పూర్తిగా మరచి పోయినట్లు తోస్తూంది ఓటరులకు గావించిన వాగ్దానాలు వాక్- దానాలేకాని వాటికి ఆచరణరూపం లేదని తేలిపోతుంది- భూస్వామ్య సంస్కరణలను ప్లానింగ్ కమీషన్ అంగీకరించింది భారత ప్రభుత్వము ఆమోదించింది కొన్ని రాష్ట్రాలలో అమలుజరిగినవికూడా ఆంధ్రప్రభుత్వము కూడా భూ సంస్కరణలను తెస్తానంటూ మున్నెన్నడోప్రకటించింది 1951 జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు ప్రణాళికలో భూ సంస్కరణలు ప్రధానస్థాన మాక్రమించినవి- మన ప్రణాళికను, మన ఆశయాలను, మన నిర్దిష్ట కార్యక్రమాన్ని ప్రజలు ముందుంచినాము- ప్రజలుకూడ నవ సమాజ నిర్మాణమునకై పోటీపడి పైపు పరుగుతీస్తే శాపవరంపరలతో వైతన్యవంతులయినారు కనుకనే నవదిశోత్సాహముతో కాంగ్రెసు ఎన్నికలనెదుర్కొని చేకూర్చారు ప్రజా ప్రభుత్వము ప్రజలకు గావించిన వాగ్దానాలను నిలబెట్టుకుందని ఆశిస్తున్నారు పటివరకు సంస్కరణలు జరుగకపోయినా సంస్కరణల సాధనలోగల సాధ్యాసాధ్యాలే కారణములని ప్రతి కాంగ్రెసు సభ్యుడు సంస్కరణలు సుముఖుడేనని నారుసభావించుచున్నారు కాన కాంగ్రెసు సభ్యులే, కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను ముందుంచుకొని ఓట్లు సంపాదించిన వారే, భూ సంస్కరణలే మాలక్ష్యమని ప్రచారము సల్పినవారే కొందరు భూ సంస్కరణలే వీలులేదంటూ, భూ సంస్కరణలను తెస్తే మనుషుల తెలివితేటలను కూడ భూమానంగా పంచాలంటూ విపరీత వాదులను రెచ్చగొట్టటం కాంగ్రెసుకు, దేశానికి ప్రజలకు తీరని అపచారము కావించడమే- కాశ్మీరు నుండి కన్యాకుమారివరకు భారత ప్రజానీకానికి ప్రీతినిస్యమువహించి సోషలిజము లక్షిస్తున్న ప్రజానంస్థయగు కాంగ్రెసులో తాము సభ్యులమన్న విషయాన్ని కూడా మరచిపోతున్నారు-

రాష్ట్ర నాయకత్వం మధ్యతరగతి ప్రజానాయకుడు శ్రీ సంజీవరెడ్డి గారిని వరించింది ఆయన నాయకత్వము కింద, ముక్కోటి ఆంధ్ర ప్రజానీకము భూస్వామ్య సంస్కరణలతో సోగలిస్తు సమాజ స్థాపనకు పునాది లేర్పడగలదని ప్రజలాశిస్తున్నారు గతాన్ని పరిశీలిస్తే అవరోధాలను అధిగమించటం, ఆశయాలను అమలుపరచటం, ముఖ్యమంత్రి జీవిత లక్ష్యమని తేలుతుంది

నేడు సామాన్య ప్రజానీకమంతా భూసంస్కరణలను కాంక్షిస్తుంది శ్రీ అల్లూరి రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్ష పదవి, శ్రీ సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రధానత్వము ముక్కోటి ఆంధ్రులకు ఆశాజ్యోతులు ఉన్నాయి ప్రజాభిప్రాయాను గుణ్యంగా సముచిత నిర్ణయాలు గావించే శ్రీ సంజీవరెడ్డిగారి నాయకత్వానికి ఆంధ్ర శాసన సభా కాంగ్రెస్ పక్షసభ్యులు అండదండగా నుండగోరుచున్నాను"

కల్లుగీత పనివారికి స్థిరమైన పని

ప్రభుత్వంచే నియమింపబడిన కమెటీ సిఫారసులకు ఆమోదం

హైదరాబాద్, జులై 24

కల్లుగీత పనివారికి స్థిరమైన పనిని చూపించాలని, అందుకు అనువుగా ఆబ్కారీపట్టాన్ని, దానిక్రింద చేయబడిన నియమ నిబంధనలని మార్చాలని కోరుతూ కల్లుగీత పనివారి తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపబడినవి వాటిని పరిశీలించడానికై ప్రభుత్వం ఒక ఉద్యోగుల కమిటీని నియమించింది కల్లుగీతవారికి పని చూపించడానికై కల్లు దుకాణాలను కల్లుగీతవారి సహకార సంఘాలకు కౌలుకు ఇవ్వవచ్చునని యీ కమిటీ సిఫార్సు చేసింది మూడు సంవత్సరాలసగటులిస్తు ప్రాతిపదికపై వాటిని కౌలుకు ఇవ్వాలని అయితే అందుకు ఆ సంఘాలు ఆర్థిక సంబంధమైన మామూలు హామీలనుయిచ్చి ఆబ్కారీ కార్యాలయొక్క ఇతర షరతులకు కూడా కట్టుబడి వుండాలి అని అది సూచించింది

ప్రభుత్వం పై సిఫార్సును దిగువ షరతులకు లోబడి ఆమోదించింది

1 లాభసాటి దుకాణాలను మాత్రం సహకార సంఘాలు తీసుకుని, లాభం రాని దుకాణాలను ప్రభుత్వానికి వదిలివేయకుండా జాగ్రత్త పడ్డానికై దుకాణాలన్నింటిని గ్రూపులుగా చేసి యథాతథంగా వుంచివేయాలి

2 సహకార సంఘాలు కల్లుగీసేవారిని కల్లు అమ్మేవారినికూడా తమ సభ్యులుగా చేర్చుకోవాలి వారు సాధారణంగా జీవనోపాధికై ఆయా దుకాణాలగ్రూపుపైఆధారపడివున్నవారై వుండాలి

3 రెండు సంఘాలలో యేదో ఒకదానిని యెంచుకోవలసి వచ్చినప్పుడు ఆ ప్రాంతపు కల్లుగీతపనివారు సభ్యులుగా గల సంఘానికి ముందు ప్రాధాన్యము ఇవ్వబడాలి

4 ఒప్పందం చేసుకున్న శిస్తు 1956 57, 1957-58 సంవత్సరాల సగటు శిస్తుకి సమానమై వుండాలి

కల్లు దుకాణాలను కౌలుకు ఇవ్వడానికిముందు కల్లుగీతవారి సహకార సంఘాలు దిగువ ఆర్థికమైనహామీలను కూడా ఇవ్వాలి

ఎ ఆరునెలలశిస్తుకు సమానమైన సొమ్మును తేగలశక్తి వున్నదని ఋజువులేసే సర్టిఫికెట్టుచూపించాలి లేదా రెండు నెలలశిస్తును డిపాజిట్టు చేయాలి అది కాక, బి రెండునెలల శిస్తును, అడ్వాన్సును డిపాజిట్టు చేయాలి సి -రెన్టెడు ఖచితంగా సంవత్సరం శిస్తును చెల్లించాలి

ఇతర ఆబ్కారీ కార్యవిషయములో వలెనే దుకాణాలు నడపడం వగైరాకు సంబంధించిన మామూలు ఆబ్కారీ కార్యయొక్క ఇతర షరతులన్నిటికూడా యీసంఘాలు పాటించాలి

ఆర్. టి. డి. పనివారల డిమాండ్లు

ప్రభుత్వం నిష్పాక్షికమైన సూచనలగూడా అంగీకరించడం లేదని మఖ్దూం

హైదరాబాద్, జులై 24

ఆర్ టి డి యూనియన్ ఆఫీసులో ఇటీవల జరిగిన ఆర్-టి డి- ఉద్యోగుల ర్యాలీలో యూనియన్ అధ్యక్షులు మఖ్దూమ్ మొహియొద్దీన్ ప్రసంగిస్తూ ప్రభుత్వం మరియు మేనేజిమెంట్ దృష్టికి ఆర్ టి డి- పనివారల ఇబ్బందులు తేబడినా వారు వాటిని పెడచెవిన పెడుతున్నారని, పనివారల డిమాండ్ల పట్ల ప్రభుత్వానికి నివేదించబడిన న్యాయమైన ప్రతిపాదనను కూడా వారు అంగీకరించలేదని, ప్రత్యక్ష దర్యమినహా ఇతర మార్గాలు కార్మికులకు లేకుండా చేయబడినదని అన్నారు ఇప్పటికైనా మించిపోయినదిలేదు ప్రభుత్వం ఆర్-టి డి పనివారల ఇబ్బందుల పరిశీలించవచ్చును

ప్రభుత్వవ్యయాన్ని తగ్గించుటకై హైపవర్ కమిటీ ఏర్పడబడగలదన్న ఇటీవలి ముఖ్యమంత్రి ప్రకటనినుగూర్చి ఇది ప్రభుత్వంలో దుబారా వ్యయాన్ని తగ్గించి పనివారలకు మంచి పరిస్థితులు ఏర్పరచేదైనా యూనియన్ సహకారముండగలదని లేక పనివారల ఇబ్బందుల ఇంకా పెంచేదైన వ్యతిరేకత ఉండగలదని అన్నారు

యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎమ్ ఎల్ అంజయ్య మరియు ఎ రాములుగారలు ఆతర్వాత మాట్లాడినారు వీరు కార్మికుల ఇబ్బందుల వివరిస్తూ పాతిపదిక వేతనంలోకరువు భత్యం కలుపాలని, సర్వీసుకు విలువ ఇవ్వాలని కోరారు

నేడే సా॥ 6-30 గం॥ నుండి గొప్ప విడుదల.

ప్రతి భారతీయ గృహమందు తులసిపూజ ఎందుకు చేయుచున్నారు?

విష్ణుమూర్తి సాలిగ్రామ రూపంగా మారుటకు కారణము?
విష్ణుమూర్తి ద్వారపాలకుడుగా ఎందుకయ్యెను?

ప్రదీప్ మరువరాని పాటలతో నిండిన మహత్తర పౌరాణిక చిత్రము

హేమలత పిక్చర్స్
'బసంత పంచమి'
(భారత స్త్రీ భక్తివిశ్వాసముల చిత్రించు గాథ)

నటవర్గము - నిరూపరాయ్, అనంత్‌కుమార్, జీవన్, ఎస్ ఎన్, త్రిపాఠి, యశోధరాఖట్టు, నిరంజన్‌శర్మ, కుమ్‌కుమ్

నిర్మాత, దర్శకుడు జయంత్ దేశాయ్
సంగీతము ఎస్ ఎన్ త్రిపాఠి
పాటలు ప్రదీప్

ప్యారడైజ్
సికింద్రాబాదు, (ఎయిర్ కండిషన్డు)

సికింద్రాబాదు పిక్చర్ సర్క్యూట్ రిలీజ్,
(Trupix)

కొద్ది రోజులు మాత్రమే.
త్వరపడి నేడేచూడండి

అంజలీ పిక్చర్స్ సువర్ణ సుందరి
(తెలుగు)

తారలు అంజలి, నాగేశ్వరరావు, రేలంగి, రాజసులోచన

కమల్ — హైదరాబాదు — రాజరాజేశ్వరి - వరంగల్
రాజేశ్వర్ — సికింద్రాబాదు — ప్రభాత్ - నిజామాబాద్
ప్రభాత్ - ఖమ్మం
Trupix — ఛమ్రియా రిలీజ్

అద్భుతమైన ప్రేమ వారము
సోదరునికొఱకు త్యాగము చేసిన గాథ

శ్రీ పిక్చర్స్‌వారి 'బంది'

తా॥ అశోక్‌కుమార్, కిశోర్‌కుమార్, అనూప్‌కుమార్, శ్యామ, వీనారాయ్, నంద, కనయలాల్, క్రిష్ణకాంత్, మిశ్రా

సంగీతము, హేమంత్ కుమార్
దర్శకత్వము ఎస్ సత్యన్‌బోస్ రేపటి నుండి

దిల్‌షాద్ — హైదరాబాద్
మనోహర్ — సికింద్రాబాదు

నేడు సా॥ 6-30 మరు 9 30 గం॥
(Trupix) విజయా రిలీజ్

దినేశ్ ఫిలిమ్స్ సమర్పించు

అమర్‌సింగ్ రాథోడ్

తా॥ నిరూపరాయ్, జైరాజ్, రమేష్ వ్యాస్, పద్మా ఖన్నా, పద్మా ఖట్టు,

రాయల్ & లిబర్టి — హైదరాబాదు — హైదరాబాదు
క్రిష్ణా & విద్యా — హైదరాబాదు — సికింద్రాబాదు

నేడు 2 ఆటలు 6-30 మరియు 9-30 గం॥
(Trupix) జగత్ పిక్చర్స్ రిలీజ్

రేపు సా॥ 2-30 గం॥ మహత్తరమైన

విడుదల.

ఉత్తమ నటవర్గముతో నిండిన మహత్తర చిత్రము
ఇంపైన సంగీతం అద్భుత ఘట్టములు గల ఉత్తమ కథానిక

ఉమా పిక్చర్స్ సమర్పించు

రాజపుత్రి-రహస్యం
(తెలుగు)

తారలు - అంజలి, ఎస్. వరలక్ష్మి, ఎమ్ జి రామచంద్రన్,
కన్నాంబ, రేలంగి, ముత్తులక్ష్మి, తంగవేలు.

దర్శకత్వం పి నీలకంఠం.

మినర్వా సింధ్రాబాదు | కమల్ హాయిద్రాబాదు | మార్కండేయ పరంగల్

Trupix ఛాయా రిలీజ్

రేపు సా॥ 3-30 గం॥ నుండి గొప్ప విడుదల.

అద్భుత ఘట్టములు, ఒడలు పులకింపజేయు కత్తి యుద్ధములు
గల రసవత్తరమైన చిత్రము
సప్త సముద్రములపై సాహస కృత్యముల చూచి
ఆనందించండి

వి. ఎన్. ఫిలిమ్స్ వారి

"సముందర్"



తారాగణం
* ప్రేమ్ నాథ్
* బి నా రాయ్
* హీ రా లాల్
* రాజేందర్
* సుందర్
* ఉల్లాస్
* నిషి
తదితరులు

సంగీతం మదన్ మోహన్ లిరిక్స్ రాజేంద్ర కృష్ణ

ఒకే పర్యాయము:

లిబర్టి హైద్రాబాదు. | స్టేట్ హైద్రాబాదు.

జాగృతి పిక్చర్స్ రిలీజ్.

హిందీ పరీక్షల పరిగణన

హిందీ శిక్షా సమితి సిఫార్సులు

న్యూఢిల్లీ జులై 24

భారత దేశంలోని వివిధ హిందీ సంస్థలు నిర్వహిస్తున్న హిందీ పరీక్షల పరిగణన విషయమై జులై 20వ తేదీన యిక్కడ జరిగిన హిందీ శిక్షా సమితి సమావేశంలో అనేక ముఖ్యమైన సిఫార్సులు చేయబడ్డాయి కేంద్ర విద్యా, వైజ్ఞానిక మంత్రిత్వశాఖలో స్టేటుమంత్రి డాక్టర్ కె యిల్ శ్రీమాలి యీ సమావేశానికి అధ్యక్షత వహించారు దేశంలోని వివిధ సంస్థలు నిర్వహిస్తున్న పరీక్షలను ఉద్యోగార్హతలకు పరిగణించడానికి యీ క్రింది ప్రధాన సూత్రాలు పాటించబడాలని యీ సమావేశం ఎఫార్సు చేసింది

అట్టి హిందీ సంస్థలు పరీక్షల నిర్వహణకు స్థిరమైన నిబంధనలను రూపొందించాలి ఆ పరీక్షలను ప్రభుత్వం పరిగణించడానికి ముందు ఆ పరీక్షా నిబంధనలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించి, అంతర్రాష్ట్రీయ సంస్థలు మాత్రం తమ పరీక్షా నిబంధనలను నేరుగా కేంద్ర ప్రభుత్వానికి పంపాలి

పొదుపు దర్యాప్తు నేమి ప్రావీణ్యం దృష్ట్యా నేమి పరీక్షా కేంద్రాలు వీలైనంత వరకు తక్కువగా ఉండాలి ఏ సందర్భంలో పదిమంది కంటె తక్కువ విద్యార్థులకు పరీక్షా కేంద్రం వుండరాదు

ప్రభుత్వ పరిగణన పొంద దల్చుకున్న సంస్థ – అంతర్రేశీయ ప్రతిపత్తి గలిగివున్నా లేక రాష్ట్రీయ ప్రతిపత్తి కలిగివున్నా -కనీసం 10 బోధనా కేంద్రాలను కలిగివుండాలి లేక 10 బోధనా కేంద్రాలు దానికి అనుబంధంగా నైనా వుండాలి బోధనా కేంద్రాలలోని అధ్యాపక సిబ్బంది అవసరమైన అర్హతలు కలిగి వుండాలి

వివిధ హిందీ సంస్థలు అభ్యర్థులకు నిర్ణయించే పాఠ్యక్రమాలు ప్రభుత్వం ఆమోదించిన సమూనా సిలబసుకు అనుగుణంగా వుండాలి ఈ సంస్థలు నిర్వహించే పరీక్షలన్నింటిలోను మౌఖిక పరీక్ష తప్పనిసరిగా వుండాలి

ప్రభుత్వ పరిగణన పొందడానికి ప్రతిసంస్థకు పరీక్షా రుసుమువల్ల వచ్చే మొత్తం మినహాగా 50 వేల రూపాయల గ్రాంటు అందుబాటులుండాలి

వివిధ సంస్థలు పరిగణన నిమిత్తం పంపే దరఖాస్తులను పరిశీలించడానికి కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ ఒక సంఘాన్ని నియమించాలి

పరిగణన శాశ్వత స్థాయిలో నే యివ్వవచ్చును భారత ప్రభుత్వం మూడు సంవత్సరాలకొకసారి ప్రతి హిందీ సంస్థయొక్క కార్యకలాపాలను సమీక్షించి అవి సంతృప్తికరంగా లేకపోతే పరిగణనకుఉపసంహరించుకోవచ్చును

భారత ప్రభుత్వం నెలకొల్పనున్న పై ప్రత్యేక సంఘం వివిధ హిందీ సంస్థలు యిప్పటివరకూ నిర్వహించిన పరీక్షల పరిగణన సమస్యను కూడ పరిశీలించాలి

అధ్యాపక శిక్షణా కళాశాలలు

హిందీయేతర ప్రాంతాలలోని ప్రతి రాష్ట్రంలోను ఒక్కొక్క హిందీ అధ్యాపకుల శిక్షణ కళాశాలను కేంద్ర ప్రభుత్వ ధన సహాయంతో నెలకొల్పడానికి ఒక సమూనా పథకాన్ని యీ సమావేశం ఆమోదించింది

ఈ సమావేశంలోయీ క్రింది తీర్మానం ఆమోదించబడింది - "హిందీ భాషా ప్రచారంలోను, అందుకు సంబంధించిన యితర కార్యకలాపాల నిర్వహణలోను చాలా రాష్ట్ర ప్రభుత్వాలు, కొన్ని యితర సంస్థలు ఎదుర్కొంటున్నందున, ప్రారంభంలో భారత ప్రభుత్వం తమ పథకాలను తామే తయారుచేసి, వాటిని నిర్వహించాలని కేంద్ర శిక్షా సమితి అభిప్రాయపడుతున్నది ఈ క్రింది చర్యలు వెంటనే అమలు జరగాలని యీ సమితి కోరుతున్నది

1 హిందీ భాషా ప్రచారానికి అఖిల భారత హిందీ సంస్థలకు నేరుగా గ్రాంటులు యివ్వాలి

2 హిందీయేతర ప్రాంతాలలోని రాష్ట్రాలను దర్శించి, హిందీ ప్రచార పథకాలను నిర్వహణకు తోడ్పడే నిమిత్తం కేంద్రంలో సలహాదారుల పదవులను ఏర్పాటు చేయాలి

3 ప్రతి రాష్ట్రంలోను హిందీ అధ్యాపకుల శిక్షణ కళాశాలను నెలకొల్పాలి రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని నెలకొల్పలేకపోతే ప్రయివేటు సంస్థలు నెలకొల్పాలి"

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రేక్షకులు, పత్రికలు పొగడుచున్న ఉత్తమ చిత్రము

చందమామ వారి

* దొంగల్లో దొర *
(తెలుగు)

నటవర్గం నాగేశ్వరరావు, గమ్మడి, జి వరలక్ష్మి, రేలంగి, పేలెస్ వగైరా

సాగర్ & అజంతా
హైద్రాబాదు | సికింద్రాబాదు

నవయుగ రిలీజ్

పొగాకు సేవ్యపుదార్లపై విచక్షణారహితమైన పన్నులు

హుజూర్ నగర్ తాలూకా పరిస్థితి

హుజూర్ నగర్, జులై 24

హుజూర్ నగరు తాలూకా సెంట్రల్ ఎక్సైజు ఇన్‌స్పెక్టరు, పొగాకు సేవ్యపుదార్లపై విచక్షణారహితమైన పన్నులు వేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు స్వంత అవసరాలకు కొద్ది గొప్ప వేసుకునే వారిపై కూడా విపరీతంగా పన్నులు వేయటం జరుగుచున్నది ఈ పన్నులనువేసే సందర్భంలో సాగు చేయబడిన విస్తీర్ణమును స్వయముగా చూడడంగానీ లేక ఆ చుట్టు ప్రక్కల రైతులను పండినపంట గురించి వివరాలు అడిగి తెలుసుకోవడం గానీ ఏమీలేదు హుటా హుటిగా గ్రామంలోకి రావటం, పెత్తందార్ల సలహాతో ఇష్ట మొచ్చినంత పన్ను వేయటం బెదిరించి సంతకాలు సేకరించటం, చాలాన్లు పైనవేసి ఖజానాలో డిపాజిట్టుమని చెప్పడం, ఇదివరకు-జానపాడు సివారు చెరువు తండ్రలరాడిలపై వేయబడిన పన్నుల తీరుచూస్తే ఇన్‌స్పెక్టరు తన అధికారాన్ని ఎంత దుర్వినియోగం చేస్తున్నదీ బోధపడుతుంది

గోన్యా అను లంబాడీ 15 కుంటలు వేస్తే 4మణుగులుకూడా తేలలేదు 210 రూపాయిల పన్ను విధించారు ఇలాగే హేమ్లా అనువాడు 10 కుంటలు సేవ్యం చేస్తే సక్రమంగా 3 మణుగులు కూడా తేలలేదు 150 రూపాయిల పన్ను విధించారు భూనూ అనువాడు 5 కుంటలు కూడా సేవ్యం చేయలేదు రు 40-0-0 విధించారు

చుక్కరోగాలు వచ్చి పంటంతా నాశనమైందనీ, జాపులుకూడా ఆధారంలేని సాధారణ చెలకల్లో ఇది పండించబడిందనీ ఎంత మొత్తుకున్నా వినిపించుకున్నారుకాదు తాను వేసిన పన్ను లెంతెంతో కూడా చెప్పకుండా చాలాన్లు వ్రాసి పైనవేసి వెళ్ళారు ప్రస్తుతం పనిలోగల ఇన్‌స్పెక్టరు విధించుచున్న పన్నుల తీరంతా సర్వ సాధారణంగా ఇలాగే వుంది (ఒ వి)

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం మరియు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీల సంయుక్త సమావేశం జులై 29 న గాంధీభవన్‌లో జరుగుతుంది అందు జిల్లా బోర్డుల ఎన్నికలు, ప్రభుత్వ పన్నుల ప్రతిపాదనలు నీరా కేంద్రాలు, భూసంస్కరణలు మున్నగు అంశాలు చర్చింపబడుతవి

కామన్ వెల్తు పార్లమెంటరీ సమావేశం

భారత రాజధానిలో డిసెంబరు 2 వ తేదీనుంచి

న్యూఢిల్లీ జూలై 24

వచ్చే కామన్‌వెల్తు పార్లమెంటరీ సమావేశం భారత రాజధానిలో యీ ఏడాది డిసెంబరు 2 వ తేదీ నుంచి ఒక వారం రోజులపాటు జరుగుతుంది ఈ సమావేశం ఆస్యాలో జరగడం ఇదే ప్రథమం రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ యీ సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతారు

49 దేశాలకు చెందిన సుమారు వంద మంది ప్రతినిధులు యీ సమావేశంలో పాల్గొంటారు భారతదేశం, పాకిస్తాన్, సింహళ దేశాలు ఉమ్మడిగా యీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నాయి

కామన్‌వెల్తు దేశాల ఆర్థిక సంబంధాలు బడుగు దేశాల సమస్యలు, కామన్‌వెల్తులో ఇంగ్లీషు భాష వహించదగు పాత్ర, సాంఘిక సేవా కార్యక్రమాలు రక్షణ అంతర్జాతీయ వ్యవహారాలు-మొదలైన విషయాలు యీ సమావేశంలో చర్చింపబడతాయి

బ్రిటను ఆస్ట్రేలియా కెనడా దక్షిణాఫ్రికా, న్యూజీలాండు, ఘనా, భారతదేశం, పాకిస్తాను, సింహళ దేశాల పార్లమెంటు సభ్యులు సమావేశం కూడా అప్పుడే జరుగుతుంది

ఇంతకుపూర్వం యీ సమావేశాలు 1948 లో లండన్‌లోనూ 1950 లో వెల్లింగ్టన్ (న్యూజీలాండు)లోనూ, 1952 లో అట్టావాలోనూ, 1954 లో నైరోబీలోనూ జరిగాయి మొదటి మూడు సమావేశాలలోనూ భారత పార్లమెంటరీ ప్రతినిధి వర్గాలు పాల్గొన్నాయి

మేలిరకం ఆటబొమ్మల తయారీ

ఏడు రాష్ట్రాలకు కేంద్ర సహాయం

న్యూఢిల్లీ, జులై 24

సంప్రదాయ సిద్ధంగా వస్తూ ఉన్న భారతదేశపు ఆట బొమ్మల తయారీ పరిశ్రమను ఆధునిక పద్ధతులలో అభివృద్ధి చేయడానికి భారత ప్రభుత్వం ఏడు రాష్ట్రాలకు ఆర్థిక సహాయం చేసింది

ఆంధ్ర ప్రదేశ్‌లో కొండపల్లిలో ఆట బొమ్మలు తయారు చేయడంలో తర్ఫీదు ఏర్పాటుకుగాను నెలకొల్పబడిన నమూనా శిక్షణ కేంద్రం ఇకపైన కూడా నిర్వహించబడుతుంది

ఈ పరిశ్రమాభివృద్ధికి గాను బొంబాయి రాష్ట్రానికి ఒక లక్ష 10 వేల రూపాయలూ, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి 12 వేల రూపాయలూ, అస్సాం రాష్ట్రానికి 22 వేల రూపాయలూ, రాజస్థాన్ రాష్ట్రానికి 13 వేల రూపాయలూ మంజూరు చేయబడింది బీహారు, పశ్చిమ బెంగాలు రాష్ట్రాలు కూడా యీ పథకం క్రింద ధనసహాయం పొందాయి

వై. ఎం. సి. ఎ. షటిల్ బ్యాడ్‌మింటన్ టోర్నమెంటు

ఈ నెల ఆఖరు వారంలో

హైద్రాబాద్, జులై 24

వై ఎమ్ సి ఎ ఆధ్వర్యంలో షటిల్ బ్యాడ్‌మింటన్ టోర్నమెంట్ ఈ నెల ఆఖరు వారంలో సికింద్రాబాద్ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో జరుగుతుంది

ప్లానింగ్ డెవలప్‌మెంట్‌ల మంత్రి వి బి రాజు ఈ టోర్నమెంటు కమిటీకి అధ్యక్షులు ఎంట్రీలు పంపవలసిన ఆఖరు తేదీ 25 జులై ఇదే రోజు డ్రాయింగ్స్ అవుతవి పురుషుల కొరకు సింగిల్స్ మరియు డబుల్స్ స్త్రీలు పిల్లలకొరకు సింగిల్స్ మ్యాచ్‌లు జరుగుతవి

పరిశోధక రియాక్టర్

వాషింగ్టన్, జులై 24

కాలిఫోర్నియా, కనోగా పార్కులో దాని వానోవెన్ వద్ద ఇ-వాట్ల పరిశోధక రియాక్టర్ ఒకటి నిర్మించటానికి నార్తుఅమెరికన్ ఏవియేషన్ కంపెనికి అణుశక్తి కమీషన్ పర్మిట్టు ఇస్తున్నది ఈ వానోవెన్ ఫెసిలిటీ అనేది చౌకగా సులభంగా నిర్వహించటానికి వీలుగా ఉండి పారిశ్రామిక ప్రయోగశాలలకు విద్యా సంస్థలకు పరిశోధన సంస్థలకు పనికి వచ్చేలాగా రూపొందించినట్టు పైకంపెనీ ఉప సంస్థ అయిన ఆటమిక్స్ ఇంటర్నేషనల్ అనేది అణుశక్తి కమీషన్‌కు తెలిపింది ఈ సంవత్సరం అక్టోబరు 30 నాటికి మొదటి రియాక్టరు పూర్తి కావలసఉంది దీనిని అమ్మకానికై నమూనా రూపంలో చేశారు

సోమశిల ప్రాజెక్టు

అమలుకు సత్వర చర్యల తీసుకోవాలని పి ఎస్ పి. అభ్యర్థన

హైద్రాబాద్, జులై 24

రాష్ట్ర పి ఎస్ పి వరంగల్‌లో ఎస్ వి గిరి అధ్యక్షతన సమావేశమై నెల్లూరు జిల్లాలోని సోమశిల ప్రాజెక్టును రెండవ ప్రణాళికలో చేర్చుటకు సత్వర చర్యల తీసుకోవాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించినది ప్రభుత్వం ఈ సూచనను ఆమోదించనిచో నెల్లూరు జిల్లా పి ఎస్ పి కమిటీ ఈ ఆశయ సాధనకై సత్యాగ్రహాన్ని ఏర్పాటు చేయవలెనని ఆదేశించినది

ఈ సమావేశం పి అండ్ టి పని వారలు ప్రాథమిక ఉపాధ్యాయులు, గ్రామోద్యోగులు, ఎన్ జి ఓ లు తమ వేతనముల హెచ్చింపుకై చేస్తున్న డిమాండ్ల బలపరస్తూ ప్రభుత్వం ఎట్టి ఆలస్యం లేకుండా వీరి కోర్కెలు పూర్తి చేయాలని కోరినది

కల్లుదుకాణాల కంట్రాక్టుకు ఇచ్చే పద్ధతిని మానుకొన్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ జిల్లా స్థాయిలో గాక గ్రామ ప్రాతిపదికపై కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘాలు ఏర్పరచబడాలని సూచించినది జిల్లా బోర్డులకు ఇతర స్థానిక సంస్థలకు వెంటనే ఎన్నికలు జరుగాలని అభ్యర్థించినది రాష్ట్రమంతా చౌక ధాన్యపు దుకాణాలు తెరవబడాలని కోరబడినది

జపాన్‌లో కొత్త భూ భౌతిక పరిశీలనా కేంద్రం

టోక్యో, జులై 24

జపాన్‌లో టోక్యోకు 360 మైళ్ళ దక్షిణాన వాల్కనిను టోరోషిమా ద్వీపంమీద విజ్ఞానశాస్త్ర పరిశీలనా కేంద్రం పూర్తయింది దీనిని ఖగోళ శాస్త్ర సంస్థ అంతర్జాతీయ భూ భౌతిక విజ్ఞాన పరిశోధనలకై ఏర్పాటు చేసింది ఈ టోరోషిమా కేంద్రం భూసమీప వాయువును ఎత్తు ప్రదేశాన ఉండేగాలి భూకంపపు వీటు బోన్ సముద్ర పరిశీలనలు జరపటానికి ఉపయోగ పడుతుంది

విమానయానంలో కొత్త రికార్డు

వాషింగ్టన్ జులై 24

అమెరికా నౌకా శాఖకు చెందిన రెండు జెట్ విమానాలు వెస్టుకోస్టు నుంచి హవాయ్‌కి 4 గంటల 45 నిముషాలలో ప్రయాణంచేసి వేగంలో కొత్త రికార్డు ఏర్పరచినవి 1952 సెప్టెంబరు 29 వ తేదీన వైమానిక శాఖ శాలూకు బి-47 అనే విమానం ఈ దూరాన్ని 4 గంటల 52 నిముషాలలో ప్రయాణం చేసింది ఆ రికార్డును ఇప్పుడు ఎ 3 డి స్కైవారియర్స్ అనే ఈ విమానాలు అధిగమించినవి

రాష్ట్రపతి నిలయం వార్తలు

హైద్రాబాద్, జులై 24

ఇండియన్ రిపబ్లిక్ అధ్యక్షులు డాక్టరు రాజేంద్రప్రసాదును నేడు రాష్ట్రపతి నిలయంలో జనరల్ శ్రీ నగేశ్ శ్రీమతి త్రినగేశ్ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ వి కాళేశ్వరరావు బ్యారిస్టర్ శ్రీకిషన్ గారలు కలిశారు

విచిత్ర మనస్తత్వాలు

సోషియో ఇకనమిక్ సర్వేలో

ఇంటర్వ్యూ గేటర్ల అనుభవాలు

హైద్రాబాద్, జులై 24

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇకనమిక్సువారు జరిపిన ఆర్థికసాంఘిక సర్వేలో ఇన్‌టర్వ్యూ గేటర్లు విచిత్రమైన అనుభవాలు ఎదుర్కొనవలసి వచ్చినది

తనభర్త ఇన్‌టర్వ్యూ గేటర్ కోరిన సమాచారాన్ని ఇస్తుండగా ఒక ఆంగ్లో ఇండియన్ వనితకు కోపంవచ్చినది పలువురు ఇది ఇన్‌కమ్‌టాక్సు డిపార్టుమెంటువారికి సంబంధించిన సర్వే ఏమోనని అనుమాన పడ్డారు ఒక మార్వాడీ కోరిన సమాచారాన్నంతా ఇచ్చాడు కాని రిజిస్టరుపై సంతకం చేయటకు అంగీకరించలేదు ఒకఇంటి యజమాని తాను క్రమం తప్పకుండా అదాయపు పన్నును చెల్లిస్తున్నామన్నాడు తిరిగి సర్వే అవసరంలేదని అతని అభిప్రాయం, మరొకతను ఈ సర్వే ఆధారంగా తన శత్రువుల గూర్చి తెగచెప్పడం మొదలు పెట్టాడు వీరవారు నివసించే ప్రాంతాలలో ఇరవాటీకాలు తీయడానికి వేస్తున్న ఎత్తు ఏమోనని అనుమాన పడ్డారు మరికొందరు పిల్లల ఎత్తుకొని పోతారేమోనని తలచారు తక్కువ ఆదాయం గలవారు నివసించే ప్రాంతాలలో సర్వేకు వచ్చిన వారిచుట్టూ ప్రజలు మూగేవారు వారే ఆ ఇంటి యజమానిపై మరికొన్ని ప్రశ్నలు కురిసంచేవారు చాలా ఇండ్లలో ఇంటర్వ్యూ గేటర్ కూర్చొని వివరాల సేకరించేందుకు స్థలమేలేదు

ఆహార కల్తీలకు సంబంధించిన సమస్యలు

కేంద్ర సంఘం పరిశీలన

న్యూఢిల్లీ జులై 24

జులై 29 30వ తేదీలలో న్యూఢిల్లీలో జరుగనున్న ఆహార ప్రమాణాల కేంద్ర సంఘం సమావేశంలో ఆహార కల్తీ నిబంధనల శాసనం సవరణ, క్రొత్త నిబంధనల తయారీ ఆహార వస్తువులలో విషపూరితమైన ఖనిజాల కలయిక మొదలైన వాటిని గురించి చర్చించ బడుతుంది

ఆహార కల్తీల నిరోధక శాసనం క్రింద చట్ట సమ్మతంగా ఈ సంస్థనెల కొల్పబడింది రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు కేంద్ర మంత్రిత్వ శాఖల ప్రతినిధులు వాణిజ్య పారిశ్రామిక వర్గాల ప్రతినిధులు ఈ సంఘంలో సభ్యులుగా వున్నారు

పులి వాతబడ్డ బిడ్డడు

లింగంపల్లి, జులై 24

ఇచ్చటికి సమీపమున గుట్టవద్దగల చిరుతపులి మూడు సంవత్సరముల వయస్సుగల పిల్లవానిని రాత్రివేళ చంపి తన ఎల్లల ఆహారముకొరకు తన గుహ వద్ద తెచ్చిపెట్టుకున్నది ఆ పిల్లవాడు యెవరు ఏ గ్రామస్తుడయినది ఇంతవరకు బయటపడలేదు (ఒ వి)

మదీన దర్‌బార్ అగర్ బత్తి



రిజిస్టర్డ్

అన్నిరకముల బత్తీలకంటె శ్రేష్ఠమైనది

సెంట్రల్ రైల్వే

రైల్వే డాక్యుమెంట్ల అదృశ్యము

ఈ క్రింద చూపబడిన రైల్వే డాక్యుమెంట్లు గుర్తింపబడిన స్టేషనుల వద్ద పోయినట్లు తెలుపబడినది కావున అట్టి వాటిని ప్రజలు మోసముచేసి ఉపయోగించ కూడదని హెచ్చరిక

(1) ముంబాయి లోకల్ ఎక్సెస్ ఫేర్ రసీదుబుక్ నెం 9514 నుండి ఫోలియో ఫాయిల్ రసీదు నెం 9514/5 రిజర్వుడు మరియు అకౌంట్ ఫోలియో నెం 9514/33 మరియు రిజర్వుడు ఫోలియో ఫాయిల్ నెం 9514/34 బుక్ నెం 9515 నుండి ఫోలియో అకౌంట్ ఫాయిల్ నెం 9515/14

(2) బెలాపూర్ ఫారిన్ టు పే" గూడ్సు రసీదు బుక్ నెం 2399 నుండిఫోలియో అన్ని ఫాయిల్స్ నెం 20

నేటి రాత్రి

"రోజులు మారాయి"
(తెలుగు)

తారాగణం -
నాగేశ్వరరావు, జానకి,
వహీదారెహమాన్

తగ్గింపు ధరలపై

నూర్ మహల్ టాకీస్
గోల్‌నాక, అంబర్‌పేట్ రోడ్
Bahar.

సంయుక్త ఆర్మీ, నేవీ & ఎయిర్ ఫోర్సు

నేషనల్ డిఫెన్సు ఎకడమీకు ప్రవేశపరీక్ష

20 వ కోర్సు - జులై 1958

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అలహాబాద్, బాంబె, కలకత్తా, ఢిల్లీ, హైద్రాబాద్ జమ్ము లూధియాన మద్రాసు, నాగపూర్, పాట్నా షిలాంగ్ నగరములయందు 1957 డిసెంబరు నెలలో ప్రవేశ పరీక్ష జరుపుదురు

వయస్సు - అభ్యర్థులు 1941 సం॥ జనవరి 2 వ తేదీకి ముందు గాని 1943 సం॥ జులై 1 వ తేదీ తరువాత గాని జన్మించి యుండకూడు

కనిష్ఠ విద్యాయోగ్యతలు -

మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైనది పరీక్షకు కూర్చున్న అభ్యర్థులనుండి లేక కూర్చొనదలచిన అభ్యర్థులనుండికూడ దరఖాస్తులు తాత్కాలికముగా అంగీకరింపబడును

పబ్లిక్ పాఠశాలల విద్యార్థులు, లేక 1958 సం॥ డిసెంబరు నెలలో కేంబ్రిడ్జి స్కూల్ సర్టిఫికెట్ పరీక్షకు హాజరుకానున్న, కేంబిడ్జి స్కూల్ సర్టిఫికట్ పరీక్ష తయారుచేయు పాఠశాలల విద్యార్థులు కూడ దరఖాస్తులు పెట్టకొనవచ్చును

ఎన్నిక - లిఖితపూర్వకమైన పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు సర్వీసెస్ సెలెక్షన్ బోర్డుముందర ఇంటర్వ్యూకొరకు హాజరు కావలసి ఉంటుంది మరియు స్పెషల్ మెడికల్/బోర్డు ఎయిర్ ఫోర్సు మెడికల్ బోర్డుచే ఫిజికల్ ఎన్‌డ్యూరన్సు పరీక్ష చేయబడును

సూచనలు గల నిర్ణీత దరఖాస్తు ఫారములు మీకు దగ్గరలోనున్న రిక్రూటింగ్ ఆఫీసు మిలిటరీ సబ్ ఏరియా హెడ్‌క్వార్టర్స్ నుండి గాని లేక నేషనల్ కేడెట్ కోర్ యూనిట్ నుండి గాని ఉచితముగా పొందగలరు

దరఖాస్తు ఫారములు, కార్యదర్శి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ధోల్‌పూర్ హౌస్, కొత్తఢిల్లీ, వారి కార్యాలయము నుండి రు 1/- మనీయార్డరు పంపిన పొందగలరు (ఈ పైకము దర్శిలా ఫీసులో సరిపుచ్చబడును) పోస్టల్ ఆర్డర్లు చెక్కులు, కరెన్సీనోట్లు అంగీకరింపబడవు అభ్యర్థులు మనియార్డరు రూపములమీద 'నేషనల్ డిఫెన్సు ఎకడమీ పరీక్ష డిసెంబరు 1957' అని వ్రాయగలెను మరియు అభ్యర్థుల పేరు, తపాల అడ్రసు బ్లాక్ లెటర్లలో ఇవ్వవలెను

ఈ పరీక్షకు వివాహము కాని పురుష అభ్యర్థులు మాత్రమే దరఖాస్తులు పెట్టుకొనవలెను దరఖాస్తులు అంగీకరించుటకు ఆఖరుతేది భారతీయులకు 1957 సం॥ సెప్టెంబరు 14 వ తేదీ యున్నూ విదేశములలో నివసించువారలకు 1957 సం॥ సెప్టెంబరు 28వ తేదీయని నియమింపబడినది

A D 57/ 85/

Edited Printed and Publicished by N Narothama Reddy M A for the Golkonda Publications Ltd at the Golkonda Press Hyderabad